THE ANDHRA PATRIKA, MADRAS.

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్య చరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1.

ఆంధ్రపత్రిక

300200

శ్రీమద్భగవద్గీత
గ్రంథకర్త:
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు. 4-0-0 పోస్టేజి రు. 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 106 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. మంగళవారం 17-7-1951 వెల 1 అణా.

కాంగ్రెస్ కార్యవర్గ సామరస్యతీర్మానానికి ఏ. ఐ. సి. సి. ఆమోదం

బెంగుళూరు సభ సమాప్తి

సమావేశ నిర్ణయాలపట్ల నెహ్రూప్రభృతులసంతృప్తి

బెంగుళూరు, జులై 15 : అఖిలభారత కాంగ్రెస్ సంఘం సమాలోచనలు నేటితో సమాప్తమైనాయి. ఇంతవరకు కాంగ్రెస్ భవిష్యత్తునుగూర్చి ప్రచారంలోకివచ్చిన ప్రవాదాలన్నిటిని ఈ సమాలోచనలలో కాంగ్రెస్ సంఘం ప్రకటిస్తూ తనలో తనకు అచంచల విశ్వాసాన్ని ప్రకటించుకుంది.

నిన్న మటుకు నిన్న కాంగ్రెస్ కార్యవర్గ పునర్నిర్మాణం ఏకగ్రీవంలో జరిగినా జరగవచ్చు అనిపించింది. కాని ఏ. ఐ. సి. సి. రహస్య సమావేశానంతరం ఆసావకాశం ఎంతో కనుక్కు పోయినట్లు కన్పిస్తున్నది.

పండిత్ నెహ్రూ కాంగ్రెస్ యోగక్షేమాలను ఆశించి కార్యవర్గ పునర్నిర్మాణం జరిగితీరాలని హెచ్చరించి వున్నారు. దీనికి ప్రత్యుత్తరంగా కాంగ్రెస్ అధ్యక్షుడు బాబూ పురుషోత్తమ్‌దాస్ టాండన్, తాను, తన కార్యవర్గం గూడా రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నట్లు తెలియజేసారు. దీనితో పరిస్థితినంతా తిరిగి పునరాలోకనం చేయవలసిన అవసరం ఏర్పడిన కారణంగా కార్యవర్గం సమాధాన ధోరణిలో ఒక తీర్మానాన్ని ఆమోదించి, ఎ. ఐ. సి. సి. ఆమోదానికి తెచ్చింది. ఏ. ఐ. సి. సి. దానిని ఆమోదించింది. ఈ తీర్మానం వల్ల కాంగ్రెస్‌కు గుంపిబలం చేకూరగలదని రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

అయితే ఈతీర్మానం రఫీ అహ్మద్ కిద్వాయికి అంత రుచించినట్లు కన్పించడం లేదు. ఈ తీర్మానం, దాని అంతమేరకు అదిబాగానే వున్నా, కాంగ్రెస్‌లోంచి, బయటకు పోయిన వారిని తిరిగి కాంగ్రెస్‌లో జేరేటట్లు చేసేదిగా లేదని ఆయన అన్నారు. అట్లాగే కాంగ్రెస్‌లోంచి ఇంకా గాజీనామాలు పెట్టదలచుకొన్న వారికి ఉత్సాహోద్దీప్తులను కల్గించేదిగా గూడా లేదని ఆయన అభిప్రాయ పడుతున్నట్లు తెలుస్తున్నది. అంతమందికి తెలియకుండా వీరిని అట్టే పెట్టడానికి ఏమహా విషయాన్నున్నా, కాంగ్రెస్ కార్యవర్గ పునర్నిర్మాణాన్ని, కాంగ్రెస్ ఎన్నికలబోర్డు పునర్నిర్మాణాన్ని గూర్చి తీర్మానంలో పెట్టనదానికన్నా సుస్పష్టంగా వుంచాలేమో తనకు తెలియదనిగూడా కిద్వాయ్ అన్నారు. ఏమైనా కిద్వాయి త్వరలోనే పండితనెహ్రూను కలుసుకొనున్నట్లున్నా, ఆ సందర్భంలో అన్ని విషయాలనుగురించి ఆయనతో చర్చించనున్నట్లున్నూ తెలుస్తున్నది. తాను భావిస్తున్న విధంగా కాంగ్రెస్ కార్యవర్గాన్ని పునర్నిర్మించకపోతే, కాంగ్రెస్‌తో తాను తెగతెంపులు చేసుకోవ తప్పదనిమాత్రం ఆయన ఖచ్చితంగా చెబుతున్నారు.

కిద్వాయ్ భావాలు ఇట్లా వున్నప్పటికి, ఏ. ఐ. సి. సి. మాత్రం కాంగ్రెస్ పట్ల అసంతృప్తితోవున్న వారందరిని తృప్తి పరచడానికి వారికి కొన్ని హామీలు ఇచ్చింది. కాంగ్రెస్‌లో ఏ ప్రాంతంలో ఎట్టి అవకతవకలు జరిగినట్లు తోచినా, వెంటనే ఆ అవకతవకలనుగూర్చి నిష్పాక్షికమైన విచారణ జరిపించగలనని హామీ ఇచ్చింది. ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయించడంలో వారి వారి యోగ్యతా దోషాలను విచారించి మరీ నిర్ణయించడం జరుగుతుందని, విశాలమైన ప్రాతిపదికల మీద ఈ నిర్ణయాలు జరగగలవని మరో హామీని ఇచ్చింది.

నెహ్రూకుమటుకు నెహ్రూకు ఈ హామీలు సంతృప్తికరంగావున్నట్లు తెలుస్తున్నది. కిద్వాయ్ అభిప్రాయాలు అలా వున్నాయి గాబట్టి అసంతృప్తిపరులను ఇవి ఎంతవరకు తృప్తి పరచగలవో మాత్రం ఇప్పుడు చెప్పడం కష్టం.

ఎవరి అభిమతాలు ఎట్లావున్నా, కాంగ్రెస్ అధ్యక్షుడు మాత్రం తన కార్యవర్గాన్ని పునర్నిర్మించదలచుకోలేదని ఆయనకు సన్నిహితులైన వారు అంటున్నారు. అయితే కార్యవర్గంలో రెండు స్థానాలు ఖాళీగా వున్నాయి. ఆ స్థానాలను నెహ్రూనియమించినవారితోగాని, ఆమోదం

(2 వ పేజి చూడుడు)

వియట్ నామ్‌లో యుద్ధ సన్నాహాలు

కొరియా యుద్ధ విరమణ ఫలితంగా కొత్త అపాయం

హానోయ్, జులై 15 : కొరియా యుద్ధవిరమణ పరిణామంగా ఇండో చైనాకు సంభవించే "కొత్త అపాయా"న్ని ఎదుర్కొనడానికిగాను యావచ్ఛక్తి సంపదలతో తగిన సన్నాహాలు చేయడానికి వియట్ నామ్ ప్రభుత్వానికి అధికారంఇస్తూ వియట్ నామ్ ప్రభుత్వాధినేత బావోదాయ్ ఈరోజున ఒక ఉత్తరువు జారీచేశారు.

ఈ సందర్భంలో వియట్ నామ్ ప్రభుత్వం విడుదలచేసిన వివరణలో ఇలా ఉన్నది :- "కొరియాలో యుద్ధ విరమణసంధి జరగడానికి అనుకూలమైన పరిస్థితులు ఏర్పడడంతో ఇండో చైనా ఉత్తర సరిహద్దుకు అపాయం అధికమైనది. ఎట్టి పరిణామాలనైనా ఎదుర్కొనడానికి తగిన చర్యలన్నిటిని ప్రభుత్వం ఇదివరకే జరిపినది."

నెహరూ లో సైనిక శాసనం అమలు

నెహరూన్, జులై 16: పర్షియా ప్రభుత్వం రాజధాని నెహరాన్ నగరంలో సైనిక శాసనాన్ని అమలు జరిపినట్లు నేడు ప్రకటించింది.

నెహరాన్‌లో అశాంతి

అవిరల్ హారిమన్ రాకపట్ల అసమ్మతి:

నెహరాన్, జులై 15 : ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రత్యేక ప్రతినిధి హారిమన్ రాకకు నిరసనగా కమ్యూనిస్టులు ఏర్పాటుచేసిన ప్రదర్శనాలతో మితవాద జాతీయవాదులు నేడు నెహరాన్ నగరవీధులలో తీవ్రసంఘర్షణలు జరిపారు. వీటిలో 12 మంది మరణించినట్లు వార్తవచ్చిన మీదట నేటి రాత్రి పర్షియామంత్రివర్గం అసాధారణ సమావేశం జరిపి, పరిస్థితులను దర్శించినది. నగరంలో మార్షల్‌లా జారీచేయటం జరగవచ్చునని భావించబడుతున్నది.

పార్లమెంటు ఎదుట నూగిన గుంపులను చెదరగొట్టడానికి టాంకులను వారిమీదికి తోలించవలసి వచ్చినది. టాంకుల కాల్పులు జరపకుండానే గుంపులు చెదరిపోయినారు.

కమ్యూనిస్టు ప్రదర్శనలు హారిమన్ రాకకు నిరసన తెలపటమే కాక అయిదేళ్ళకిందట అబదాన్ నూనె కార్మికులు జరిపిన సమ్మె వార్షికోత్సవాన్ని కూడా జరిపినది. ఆసమ్మెకు సందర్భంలో 47 మంది ప్రాణాలను గోల్పోయినారు.

దొమ్మీదారులను చెదరగొట్టడానికి పోలీసులు అనేకసార్లు లాఠీఛార్జీలను చేశారు. ఒక్క సారి జరిపిన లాఠీ ఛార్జీలో నే 50 మంది గాయపడ్డారనీ, అందులో సగంమంది తీవ్రంగ గాయపడ్డారనీ ఒక పత్రిక ఫొటోగ్రాఫర్ తెలియజేశారు. రాను రాను కొట్లాటముదిరి, గుంపులు పోలీసులమీదనే రివాల్వర్ కాల్పులను జరపటంవల్ల టాంకులను తీసుకురావలసి వచ్చినది. రాత్రి పదిగంటలకల్లా పరిస్థితులు దాదాపు అదుపులోకి వచ్చినవి.

అధికార వార్తలను పట్టి ముగ్గురు పోలీసులతో సహా 20 మంది జనం మరణించారనీ, 1500 మంది గాయపడ్డారనీ, కనీసం 50 మంది అరెస్టయినారనీ తెలుస్తున్నది. 12 మంది చనిపోయినట్లు కచ్చితంగా తెలుస్తున్నదని ఒక పోలీసు అధికారి తెలియజేశారు. పార్లమెంటు సమీప ప్రాంతాల్లో పోలీసులు గోడ్లకు ఆటంకాలను పెట్టి మరఫిరంగులను నిలబెట్టి ఉంచారు.

1500 మంది కమ్యూనిస్టులు హారిమన్‌నూ, అమెరికా, బ్రిటన్‌లనూ, ఆంగ్లో ఇరానియన్ కంపెనీనీ నిరసిస్తూ ప్రదర్శనలు జరిపారు.

'పర్షియాలో మరొక కొరియాను సృష్టించటానికే హారిమన్ ఇక్కడికి వచ్చాడు.' 'బ్రిటిష్ వాళ్ళను బయటికి తన్ని వేయండి'. 'మన రక్తాన్ని పీలుస్తున్న ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదపు జలగలను పర్షియా ప్రజలు వదిలించుకోవాలి', 'రాజకీయ ఖైదీలంతా సామ్రాజ్యవాదుల ఖైదీలే కనుక విడుదల చేయాలి' అంటూ లౌడ్ స్పీకర్‌లు అమర్చబడిన కార్లలోనుంచి నినాదాలు చేశారు. సైకిళ్లమీద ప్రదర్శనలు జరిపారు.

ప్రదర్శనదారులు అమెరికన్, బ్రిటిషు రాయబారి కార్యాలయాలను సమీపించేటప్పటికి వాటికి సాయుధ పోలీసుల రక్షణ ఏర్పాటు చేయబడి వున్నది.

ఇంతకుముందు ముస్లిం మత వాదుల సంస్థ 'ఫదాయీ ఇస్లాం' కు చెందిన 200 మంది సభ్యులు ముల్లాల నాయకత్వాన న్యాయశాస్త్ర భవనాన్ని ఆక్రమించి, తమ నాయకులను విడుదల చేయవలసినదని ఉపన్యాసాలుచేశారు. చివరకు ప్రభుత్వ న్యాయవాది వచ్చి ఆవిషయాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చిన తరవాతనే వెళ్ళిపోయినారు.

పర్షియా రాజు ప్రధానులకు ట్రూమన్ సందేశం

నేను హారిమన్ టెహరాన్‌లో దిగినప్పుడు పర్షియా విదేశాంగ మంత్రి కాజిమీ, అమెరికన్ రాయబారి గ్రేడీ ఆయనకు స్వాగతమిచ్చారు. (కొన్ని వివరాలు నిన్న ప్రకటించబడినవి.)

"నేను ప్రెసిడెంట్ ట్రూమన్‌దగ్గరనుంచి పర్షియా రాజుకూ, ప్రధాని మొసాదిక్‌కీ వ్యక్తిగత సందేశాన్ని

(2-వ పేజీ చూడుడు)

'కాంగ్రెస్‌ను వదలిన మిత్రులు తమ నిర్ణయాన్ని మార్చుకోవాలి'

ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షుని హితవాక్యం

మద్రాసు, జులై 16: "బెంగుళూరు సమావేశంలో ఆమోదింపబడిన ఐక్యతా తీర్మానానుసారంగా, ఆంధ్రదేశంలో కాంగ్రెసునుంచి నిష్క్రమించిన మిత్రులు తమ నిర్ణయాన్ని పునర్విమర్శ చేసుకొని కాంగ్రెసులోకి మళ్ళీ రాగలరని ఆశిస్తున్నాను" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారు నేడు బెంగుళూరునుంచి కారులో వచ్చిన వెంటనే ఆంధ్రపత్రిక ప్రతినిధి సందర్శించగా చెప్పారు.

సంజీవరెడ్డిగారు యీ విధంగా అన్నారు: "అన్ని విధాలా బెంగుళూరు సమావేశం జయప్రదమైంది. కాంగ్రెసు నాయకుల్లో ఏకీభావం కుదిరింది. నెహ్రూ, టాండన్‌లకు విభేదాలున్నాయన్న పుకారులనుబట్టి చూస్తే జరిగిన చర్చలలో విభేదాలు ఏమీ ఉన్నట్టే కనిపించలేదు. ఐక్యతా తీర్మానం ఆమోదానికి నెహ్రూ చాలా ప్రోత్సహించారు. ఆంధ్రదేశంలో కాంగ్రెసునుంచి వెళ్లిపోయిన మిత్రులు మళ్లీ కాంగ్రెసులోకి రాగలరని ఆశిస్తున్నాను."

సత్యనారాయణగారి అభిప్రాయం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి అల్లూరి సత్యనారాయణ రాజుగారు ఇట్లా చెప్పారు :—

"నెహ్రూ నాయకత్వానికి ఈ దేశంలో అడ్డులేదని బెంగుళూరు సమావేశం మరొకసారి ఋజువుచేసింది. రెండు ధోరణులకు, టాండనూ, నెహ్రూనూ ప్రాతినిధ్యం వహిస్తూనే తప్ప కాంగ్రెసు అడ్డదిడ్డంలో వారికి భిన్నాభిప్రాయాలు లేవు. ఇంతవరకూ కాంగ్రెసు ఒక బ్రహ్మాండమైన జాతీయ సంస్థగా మాత్రమే వుండినది. ఈజాతీయ తత్వాన్ని నిలబెట్టుకుంటూనే ఇప్పటి నుండి కాంగ్రెసు ఒక సుస్థితమైన రాజకీయపార్టీగా వ్యవహరిస్తుంది. ఐక్యతా తీర్మానానికి అర్థం క్రమశిక్షణ రహితమైన గందరగోళపు రాజకీయ సంస్థకాదు. ఆంధ్రదేశంలో ఏవో కారణాల వలన బయటికిపోయిన వారైనప్పటికీ గూడా బెంగుళూరు సమావేశపు తీర్మానాన్ని దృష్టిలో వుంచుకొని తమ నిర్ణయాన్ని పునరాలోచించి కాంగ్రెసులో చేరవలసిందిగా హృదయ పూర్వకంగా కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షులు ఇట్టి ఐక్యతను సాధించడానికి చాలా దీక్షతో టి వున్నారు.

ప్రకాశంగారి వైఖరి

మద్రాసు, జులై 16 : బెంగుళూరు సమావేశాన్ని గూర్చి టంగుటూరి ప్రకాశం పంతులుగారిని ఆంధ్రపత్రిక ప్రతినిధి సంప్రదించగా తాము చెప్పేది ఏమీ లేదనీ, భిన్నాభిప్రాయంగల వారిలో ముఖ్యులైన కిద్వాయిగారు ఒకవారం గడువు పెట్టారుగదా అనీ అన్నారు. బెంగుళూరు సమావేశానికి తాము వెళ్లలేదనీ, బెంగుళూరు తీర్మానాలు ఏమిగా అమలు చేయనున్నారో తెలియదనీ తాము చెప్పేది ఏమీలేదనీ పంతులుగారన్నారు.

కిద్వాయిగారు ఒకవంక కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను ఆమోదించామంటూ, మరొకవంక ఇతర వ్యవహారాల్లో తృప్తి కలుగలేదంటున్నారు గదా అనగా ఎవరి అభిప్రాయాలు వారివి అని పంతులుగారు చెప్పారు.

ప్రజాపార్టీ పరిస్థితి ఏమునగా ప్రజాపార్టీ పరిస్థితినిగూర్చి కృపలానీగారు చెప్పే ఉన్నారనీ, వారు చెల్లడించిన అభిప్రాయాలకు భిన్నంగా తాము చెప్పవలసింది లేదనీ కృపలానీ అభిప్రాయ మే తమ అభిప్రాయమనీ ప్రకాశంగారు అన్నారు.

ముఖ్యమంత్రి అభిప్రాయం

మదరాసు, జులై 16 : మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ పి. యస్. కుమారస్వామి రాజా బెంగుళూరు అఖిలభారత కాంగ్రెసు సమావేశమును గూర్చి నేడు విలేఖరులతో మాట్లాడుతూ "పూర్వపు సభలవలెనే ఈ సభగూడా చాలా ప్రశాంతంగా నడిచిపోయిందని" అన్నారు.

ముఖ్యమంత్రి బెంగుళూరు సభలకు హాజరై నిన్న సాయంత్రం తిరిగి వచ్చారు.

"అక్కడ జరిగిందంతా చూస్తే కాంగ్రెసులో అసలు చీలికలున్నాయా అనిపించింది. కాంగ్రెసు నుండి అప్పుడప్పుడు కొంతిమంది నిష్క్రమించటం కొత్త ఏమీకాదు. కాంగ్రెసు చరిత్రను గమనిస్తే ఒక్కొక్క దశలో కొందరు కాంగ్రెసునుండి విడిపోతూ వచ్చారని" కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

ఉత్తర చైనానగరంలో శాల్వేషన్ ఆర్మీపై నిషేధం

హాంకాంగు, జులై 16: ఉత్తరచైనాలోని టియంట్సిన్‌లో శాల్వేషన్ ఆర్మీ నిషేధింపబడినట్లు పెకింగు రేడియో నేడు ప్రకటించినది. "ప్రజాస్వామ్య దేశాలలో విధ్వంసక చర్యలు జరపడానికి సామ్రాజ్యవాదులు కొల్పిన సంస్థలలో అది ఒక"టని యంట్సిన్ పైన్యాధికారవర్గం ప్రకటన చేసినది.

బ్రిటన్‌కు నైజ ప్రయాణం

న్యూఢిల్లీ, జులై 16 : భారతదేశంలోని బ్రిటిష్ హైకమీషనరు సర్ ఆర్చిబాల్డ్ నైజ నిన్న బ్రిటన్ వెళ్లారు.

తూర్పుపంజాబు, కాశ్మీర్ సరిహద్దులలో భారత సేనల కేంద్రీకరణ

పాకిస్థాన్ ప్రధాని ఆరోపణ

కరాచీ, జులై 15 : భారత ప్రభుత్వం తనకున్న మొత్తం సైన్యంలో నూటికి 90 వంతుల భాగాన్ని తూర్పు పంజాబులోను జమ్ము కాశ్మీర్ సంస్థానంలోను పాకిస్థాన్ సరిహద్దులవద్ద కేంద్రీకరించిందనీ, ఈ కేంద్రీకరణవల్ల పాకిస్థాన్ శాంతి భద్రతలకేగాక ప్రపంచశాంతికికూడా భారత ప్రభుత్వం తీవ్ర ప్రమాదాన్ని ఆపాదించింది అయిందనీ, పాకిస్థాన్ ప్రధానమంత్రి లియాకతాలీఖాన్ ఈవేళ ఆరోపణ చేశాడు.

పాకిస్థాన్ శాంతి భద్రతలకు వాటిల్లిన ఈ మహోపద్రవాన్ని తొలగించవలసిందిగా కోరుతూ భద్రతా మండలికీ, కామన్వెల్తు రాజ్యాలూ, అమెరికా మొదలుగా గల సర్వమిత్ర దేశాలకూ, కాశ్మీర్ మధ్యవర్తి డా॥ ఫ్రాంక్ గ్రాహంకూ సందేశాలు పంపాననికూడా లియాకతాలీఖాన్ వెల్లడించాడు.

ఇరుసుపొగుసున వున్న తమ ఉభయ దేశాలూ శాంతి సామరస్యాలతో మెలగటం వాంఛనీయం అని, భారతీయ సైన్యాలవల్ల పాకిస్థాన్ శాంతి భద్రతలకు ఏర్పడిన ఉపద్రవాన్ని తొలగించవలసిందని కోరుతూ భారతి ప్రధాని పండిట్ నెహ్రూకు కూడా యీ వేళ ఒక తంతివార్త పంపానని పాక్ ప్రధాని ప్రకటించాడు. ఐక్యరాజ్య సమితిలోని తన ప్రతినిధిని భద్రతామండలికి ఈ విషయాన్ని గురించి ఫిర్యాదు చేయవలసిందిగా ఆదేశించానని ఆయన చెప్పాడు.

అమెరికాకూ కామన్వెల్తు దేశాలకూ మీరు పంపిన సందేశంలో, మీరు ఆదేశాల సహాయాన్ని కోరుతూ నిర్దిష్టమైన ప్రతిపాదనలు ఏమైనా చేశారా అని ప్రతికా విలేఖరులు ప్రశ్నించగా "ఈపరిస్థితిలో పాకిస్థాన్‌కు ఏ విధంగా సహాయపడితే బాగుంటుందో ఆ విషయాన్ని వారే ఆలోచించి నిర్ధారణ చేసుకోవాలని" లియాకతాలీఖాన్ అన్నాడు. "పాకిస్థాన్ శాంతి భద్రతలకు కల్పించిన యీ ఉపద్రవాన్ని తొలగించవలసిందిగా పండిట్ నెహ్రూకు ఆదేశాలు తమంతట హెచ్చరిక చేయగలవని నేను భావిస్తున్నాను. ఎలాంటి అవాంతరం సంభవించినా ఎదుర్కొడానికి పాకిస్థాన్ తగిన బందోబస్తులన్నీ చేసుకొని సిద్ధంగా వుంది. బలప్రయోగానికి పాల్పడిరింపులకూ పాకిస్థాన్ ఒక్కనాటికీ జడిసేదిలేదు." అని లియాకతాలీఖాన్ ప్రకటించాడు. పాకిస్థాన్‌కు ఇండియాకు మధ్య ఏర్పడిన వివాదలను సామరస్యంగా పరిష్కరించుకోడానికి ఎన్ని విధాల ప్రయత్నించాలో అన్ని విధాలా తాను ప్రయత్నించానని, కాని ఇండియా అడుగడుగునా ప్రతిబంధకాలు కల్పిస్తూ, ఈ ప్రయత్నాలను భంగపరుస్తూ వచ్చిందనీ లియాకతాలీ అన్నాడు. "వివాదాల పరిష్కారానికి నిర్దిష్టమైన మార్గాలను సూచిస్తూ యుద్ధ నిషేధ ఒడంబడిక ఒకటి చేసుకోవాలని నేను ప్రతిపాదించాను. ఆ ప్రతిపాదనను కూడా పండిట్ నెహ్రూ అంగీకరించలేదు. కాశ్మీర్ సమస్యే, ఇండియా పాకిస్థాన్ల మధ్య అపరిష్కృతంగా వున్న సమస్యలన్నిటిలోకీ, గడ్డు సమస్య విషయంలో భారత ప్రభుత్వం చిత్తన్న వైఖరి భారతి ప్రతిక్రమణ విధానానికి మచ్చుతునక లియాకతాలీఖాన్ నెపపెట్టాడు. తీయ సైన్యంలోని కవచశకలలో ఇంచుమించు అన్నీ పాకిస్థాన్ సరిహద్దులవద్ద కేంద్రీకరించి వున్నాయని ఆయన చెప్పాడు.

శ్రీ సంజీవరెడ్డి రాజీనామా ఉపసంహరణ

కాంగ్రెసుఅధ్యక్షునికి లేఖ

బెంగుళూరు, జులై 15: ఆంధ్ర రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షులగు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు తమ రాజీనామాను ఉపసంహరించుకొనిరని కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు నేడు పత్రికా ప్రతినిధులకు వెల్లడించారు. తమ రాజీనామాను ఉపసంహరించుకొనుచున్నట్లు శ్రీ రెడ్డిగారు వ్రాసిన లేఖ కాంగ్రెసు మహాసభాధ్యక్షులకి అందిందని శ్రీ వెంకట్రావుగారు తెలియజేశారు.

మద్రాసు మంత్రివర్గం

శాఖలభర్తీ సంగతి మళ్ళీ ఆలోచనలో పడిందట!

మద్రాసు, జులై 16: మద్రాసు మంత్రివర్గంలో ఆంధ్రుల భర్తీచేసే విషయము యింపులో పడిందని అక్కడివారు చెబుతున్నారు. స్థానాలను భర్తీచేస్తే తమిళనాడు నుంచి గూడా తమను తొందరపెట్టి వాళ్లు బయలుదేరుతారనీ, ఆశలను భర్తీ చేయకపోయినా ఆగటంలేదుగదా అనీ తమిళ కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ నాడార్‌గారు మద్రాసు ముఖ్యమంత్రికి కాంగ్రెసు పక్షాన తెలియజేశారు. ఏమైనా జరిగేట్టుఉంటే ఈ నెలరులో జరగవలసిందేగాని ఆలస్యమైతే ప్రయోజనంలేదనీ, ఆ స్థానాలు భర్తీఅయి తీరవలసిందేనని ఆంధ్ర కాంగ్రెసు నాయకులు పట్టుబడుతున్నట్టు తెలుస్తోంది.

ప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షుల సభ వాయిదా

బెంగుళూరు, జులై 15: ఇవ్వాళ నిన్న సమావేశము కావలసియుండి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షుల సభ వాయిదా పడింది. ఈ సభ న్యూఢిల్లీలో జరుగుతుంది. సభ జరుగు తేదీ ఇంకా నిర్ణయం కాలేదు.

కేసాంగ్‌కు తాటస్థ్య ప్రాంత ప్రతిపత్తి: కమ్యూనిస్టుల సమ్మతి

టోకియో, జులై 16: కేసాంగులో నేటి ఉదయం 10 గంటలకు కొరియా యుద్ధ విరమణ సంభాషణలు పునః ప్రారంభమైనవి.

కేసాంగుకు దక్షిణదిశగా తటస్థ ప్రాంతానికి ఆవల ఒక కమ్యూనిస్టు రేడియోటెంటు రక్షణార్థేణి నిర్మిస్తున్నట్లు అమెరికా అష్టమసైన్యం ప్రకటించినది. కొరియా యుద్ధ విరమణ సంభాషణలు ప్రారంభమైనది లగాయతు ఆ ప్రాంతంలో ఇంతే ఎక్కువ కమ్యూనిస్టు సైన్యంలేదు. ఇంకేకనదికి ఉత్తరంగా ఉన్న ప్రాంతంలో తిరిగి పోరాటం కూడా చెలరేగినది.

నిన్న సమావేశం ప్రారంభం కాగానే, కేసాంగు ప్రాంతాన్ని తటస్థంగా పరిగణించి, ఆ ప్రాంతంలోని సైన్యాలన్నిటిని ఉపసంహరించడంపై సమితి ప్రతినిధివర్గానికి, కమ్యూనిస్టు ప్రతినిధులకు అంగీకారం కుదిరినది. తటస్థ ప్రాంత నిర్మాణంపై ఎట్టి విభేదాలు ఏర్పడలేదని టోకియోలోని జనరల్ రిడ్జివే కార్యాలయం ప్రకటించినది. క్రిందటి వారంలో సంభాషణలు నిలిచి పోయి నప్పుడు జనరల్ రిడ్జివే విధించిన షరతులలో అది ఒకటి.

నిన్నటి సంభాషణలలో సమితి ప్రతినిధి వర్గనాయకుడువైస్ అడ్మిరల్ జాయ్ ఈక్రింది ప్రతిపాదనలు చేశారు. (1) కేసాంగుకు వచ్చేమార్గాన్ని సమితి ప్రతినిధి వర్గంవారికి చెందిన మోటారు బండ్లు ఎట్టి నిర్బంధాలు లేకుండా యథేచ్ఛగా ఉపయోగించడానికి అవకాశం కల్పించాలి. (2) కేసాంగు చుట్టూ అయిదువేళ్ళ దూరంలో ఉన్న ప్రాంతం అంతటినీ తటస్థ ప్రాంతంగా పరిగణించవలసి ఉన్నది. కేంద్రంలో ఉండే కేసాంగులో మిలిటరీ పోలీసులు మినహాగా సాయుధ సైనికులు ఉండకూడదు. (3) సమావేశం జరిగే ప్రదేశం రక్షణకు నియమింపబడే వారివద్ద ఆయుధాలు ఉండకూడదు.

ఈ ప్రతిపాదనలపై తమలో తాము చర్చించుకోవడానికి 15 నిమిషాలు వ్యవధి ఇమ్మని కమ్యూనిస్టు ప్రతినిధివర్గ నాయకుడు జనరల్ నామ్ ఇల్ కోరారు. చర్చల అనంతరం వారు ఆ ప్రతిపాదనలను అంగీకరించారు.

దక్షిణ కొరియాలో జరుగుతున్న వ్యతిరేక ప్రదర్శనాలు కొరియాయుద్ధ విరమణ సంభాషణల సాఫల్యానికి ప్రతిబంధకమని అమెరికన్ సైన్యాధికారులు, రాజకీయోద్యోగులు దక్షిణ కొరియా ప్రభుత్వానికి తెలియ పరిచారట.

నిన్న సమితి ప్రతినిధులతోపాటు 20 మంది పత్రికా విలేఖరులుకూడా కేసాంగుకు వెళ్లారు. వారికి మార్గంలో ఎట్టి ఆటంకాలు కల్పించబడలేదు. నిన్నటి సంభాషణలు రెండుగంటల సేపు జరిగినవి.

కొరియానుండి విదేశాల సైన్యాలను ఉపసంహరించాలనీ, ఆ సైన్యాలు ఉన్నంతకాలం కొరియాకు ఎట్టి స్వాతంత్ర్యం ఉండదనీ ఉత్తర కొరియాలోని పైఅంగ్‌యాంగ రేడియో ఈ రోజున పునరుద్ఘాటించినది.

సోమవారం సంభాషణలు

టోకియో, జులై 16: కేసాంగులో కమ్యూనిస్టులతో సంభాషణలు జరుపుతున్న సమితి ప్రతినిధి వర్గంవారు నేటి అపరాహ్నం 2-7 గం.లకు సమితి సైనిక స్థావరానికి తిరిగి వచ్చారు. నేటి సంభాషణలు పెనుకటి సమావేశాలకన్న 4 గం. ముందుగా సమాప్తమైనవి.

కేసాంగు ప్రాంతం తటస్థంగా పరిగణించే విషయమై జనరల్ రిడ్జివేవిధించిన షరతులను కమ్యూనిస్టులు పాటించారు.

సంతోషింపతగిన విషయము

ఆనందసుధ	స్త్రీసుధ	బాలసు
సమస్త జనులకు కంఠపుష్టిని, బలమును, చక్కని ఆరోగ్యమును కలిగించును.	స్త్రీలకు చక్కని ఆరోగ్యమును, సంతోషమును, సత్సంతానమును కలిగించును.	పసిపిల్లలయి సమస్త వ్యాధు నశింపచేయును.
15 దినములకు 8 బౌ॥ సీసా 1 కి రు 3-0-0లు	1 నెలకు 1 తులము రు 4-0-0 లు.	1 నెలకు 60 సీసా 1 కి రు 1-0

ప్రతి పాపులోను అడగవలయును.
శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు
రాజమండ్రి.

బాల్కన్ ప్రాంతాలలో కమ్యూనిస్టు సేనల విస్తరణ

లండన్, జులై 15: "ఈ వారపు బల్గేరియా, హంగరీ, రుమేనియాలకు 8,30,000 కు పైగా సాయుధబలాలు ఉన్నవి. యుద్ధానంతర శాంతి ఒప్పందంలో అనుమతించబడ్డ బలానికి ఇది మూడురెట్లు ఉన్నది. బాల్కన్ ప్రాంతంలో యుద్ధం వచ్చేదీ లేనిదీ పూర్తిగా సోవియట్ యూనియన్ మీదనే ఆధారపడి ఉన్నది." అని యుగోస్లావ్ పార్లమెంటు విదేశ వ్యవహారాల సంఘకార్యదర్శి వ్లాడిమీర్ డెడియర్ నేడిక్కడి ప్రకటించాడు.

టిటో ఆధ్యక్షత్రుల్లో బకరయిన డెడియర్ బ్రిటిష్ లేబర్ పార్టీ పార్లమెంటరీ బృందం మీద మూడురోజులకిందట ఇక్కడికి వచ్చాడు.

సోవియట్ సహచరుల సైన్యాల్లో అధికభాగం యుగోస్లావ్ సరిహద్దుల దగ్గరే ఉన్నవని ఆయన అరోపించాడు.

"హంగరీసైన్యం గడచిన 6 నెలలలోనూ 165 వేలనుంచి 2 లక్షలకు పెంచబడినది. టాంకులతోసహా అనేక ఆయుధాలను రష్యా ఇటీవల హంగరీకి సప్లయి చేసినది. రుమేనియాసైన్యం గడచిన 6 నెలలలోనూ 60 వేలనుంచి 432 వేలకు పెంచబడినది. బల్గేరియా సైన్యం ఇప్పుడు రెండు లక్షలకుపైగా ఉన్నది.

ఏడాదినుంచీ సోవియట్ యుద్ధ సామగ్రి నల్లసముద్రపు రేవులకు తరలించబడుతున్నది. యుగోస్లావ్-బల్గేరియన్ సరిహద్దుల్లో ఒక బల్గేరియన్ పైన్యకళం పూర్తిగా నిష్క్రమించి ఆయుధాలతో సిద్ధంగా ఉన్నట్లు ఇటీవల గుర్తించబడ్డది" అని ఆయన వివరించాడు.

గంటల పంచాంగం

ఖర సం॥ ఆషాఢ శు॥ త్రిరాదశి 1951 సం॥ జూలై 17 మంగళవారం సం॥ త్రయో॥ ప 8-15 వరకు తె 4-31 యా సా 6-57 వర్జ్యం ఉ 6-17 కు. సా ప 5-88 ల 6-57 కు. రా వ 3-28ల 4-47 కు.

శు॥ పూర్ణిమ జూలై 18 బుధవారం బు॥ పూర్ణిమ రా 12-45 పూ॥ సా ప 4-2 వర్జ్యం రా 11-5 ల 12-30 కు.

ఆంధ్రపత్రిక

ఒడబేయని యినంచిన సరిపడ, ఈ త్రియము తన మనంబున కగు నా కొరంబు నవివేయునవికి పరాయణము పరమదర్శనపథముం కెల్లన్. (మహాభారతము)

ఖర సం॥ ఆషాఢ శు॥ త్రియోదశి

మంగళవారం

బెంగుళూరు నిర్ణయాలు

కాంగ్రెసులో సామరస్యం సాధించే సంకల్పంతో కార్యవర్గంచేసిన తీర్మానాన్ని అ.భా. కాంగ్రెసు సంఘం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇంతటితో ఇప్పటికి దాదాపు రెండు మాసాలుగా, బెంగుళూరు సమావేశాన్ని గురించి సాగుతున్న ఆందోళనలూ, ఊహాగానాలూ ఆవిరిలా వారించి పోవచ్చు. బెంగుళూరు సమావేశం కాంగ్రెసువారి కురుపాండవ యుద్ధంగా పరిణమించి, కాంగ్రెసు విచ్ఛిత్తికి దారితీయుకలదని కొందరు ఆశించారు. సమావేశం ఎట్టి రభసా లేక అనుకున్న కార్యక్రమం అనుకున్నట్లుగా జరిగిపోవటం కలహ భుక్కులకు అశాభంగం కలిగించియుండవచ్చు. సామరస్యానికి సంబంధించిన వ్యవహారం అనేది ఏదీ ఈ సమావేశంలో రాదని ఎన్నికల ప్రణాళిక [illegible] నిస్టు పైనాలో తిరిగి వాణిజ్య సంబం[illegible] పెట్రోలు [illegible] కార్య సమావేశంలో ప్రధాని నెహ్రూ, కార్యవర్గాన్నీ ఎన్నికల సంఘాన్నీ పునర్నిర్మాణం [illegible] గ్యలన్న బాంబును విసిగలిగితేనే కాంగ్రెసుకు ప్రతిష్ట అనేది నిలుస్తుంది. కాంగ్రెసు వాదులలో ఆదర్శాలపట్ల పూర్వం ఉన్న నైశిత్యం కాస్త మరుగునపడ్డది. ఇప్పుడిది తిరిగి ప్రకాశవంతం కావాలి. పండిత నెహ్రూ దానికే ప్రయత్నిస్తున్నాడు. ఆయన ప్రతిఉపన్యాసంలోనూ, ఈభావమే ద్యోతక మవుతున్నది. కాంగ్రెసువాదులందరూ నెహ్రూ సందేశమును శిరసావహించెదరుగాక.

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక

శ్రీ గోపాలన్ విమర్శ

అహ్మదాబాదు, జులై 15: కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ వి. కె. గోపాలన్ నేడు కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను విమర్శిస్తూ అహ్మదాబాదు జిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభలో ఉపన్యసించారు. ఎన్నికలకోసం కాంగ్రెస్ చేస్తున్న ఈ వాగ్దానాలను, ఈ నాలుగు సంవత్సరాలుగా అదేనడిపించిన ప్రభుత్వ వ్యవహారాన్ని బట్టి పరిశీలించవలసివుంటుందని ఆయన అన్నారు.

మనదేశంఎదుర్కొంటున్న సమస్యలన్నింటిలోకి వ్యవసాయక సమస్య ప్రధానం డమైనది. పరిహారం నిమిత్తం లేకుండా జమీందారీలను రద్దు చేసినప్పుడే ఈ సమస్య సర్వంగా పరిష్కారం కావడం, పారిశ్రామికమైన అభివృద్ధి సాధ్యంకావడం జరుగుతుంది. అందాకా ఎన్నిమాటలు చెప్పినా అవి నట్టిమాటలని అన్నారు.

దేశ స్వాతంత్ర్యం విషయంలో మానం వహించిందని, చేసిన వారికష్టాలపట్ల సానుభూతిని వెలిబుచ్చుతూ, నూలు ఎగుమతులను నూచ్చిపెదలకుండా పూరుకుం టున్నదని గూడా అయన విమర్శించారు.

దేమున్నది! వాస్తవానికి ఈ ఆహ్వానం పునర్నిర్మాణంకన్న ఈ దాత్తమైంది. పైగా ఈ ఆహ్వానాన్ని కార్యవర్గమే కాకుండా అ. భా. కాంగ్రెసు సంఘం కూడా ఏకగ్రీవంగా బలపరచటంవల్ల దాని విలువను గురించి శంకించవలసిన లేదు, కాంగ్రెసువంటి మహాసంస్థ ఈ విధంగా విజ్ఞప్తి చేయడం తప్ప కేవలం ప్రాధేయపడి ప్రార్థించలేదు. రఫీ అహమ్మద్ కిద్వాయిగారికి సంతృప్తి లేకపోవచ్చు. నిష్కర్షమించినవారి మాట అలా ఉంచగా, నిష్కర్షమించదలచిన వారిని ఆపటానికైనా తోడ్పడడంలేదని వ్యాఖ్యానించవచ్చు. వారి వ్యాఖ్యానం కూడా ఇటీవలి వారి రాజకీయాలపద్ధతి నే ఉన్నది. ప్రత్యర్థులు రాజీ మార్గానికి రావటమే కాకుండా, పశ్చాత్తాపప్రాయశ్చిత్తి కాండలకు గురికావాలని వారి అభిప్రాయం కాబోలు! 22 వ తేదీకైనా వారు అటో ఇటో తేల్చుకుంటారనేది సందేహమే!! పండిత నెహ్రూ సభ్యులకు ఉద్బోధించారన్నట్లు విభేదాలు వ్యక్తిపరమైనవి కారాదు. ఈ తీర్మానాన్ని ఆమోదించామంటే ఆమోదించామని కాక హృదయపూర్వకమైన అహ్వానమన్నట్లు విశ్వాసం కలుగచేయాలి.

బెంగుళూరు సమావేశం సర్వతోముఖంగా జయప్రదమైన సమావేశం అని చెప్పాలి. ముఖ్యంగా ప్రధాని నెహ్రూకు విజయం, కాంగ్రెసుకు ఒక విస్పష్ట ఆశయాన్నీ ఒకవధకాన్నీ ఒక తాత్వికసంధానాన్నీ ఇచ్చారు. ఇవి లేని కొరత ఇన్నాళ్లూ కాంగ్రెసులో కనపడుతున్నది. నేటితో అలాంటి లోపం తీరిపోయింది. కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికి పదగుంభనలతో కూడిన ప్రకటన కాదు. [illegible] ప్రత్యేకమైన మహత్తర [illegible] సంస్థకు మెంత పవిత్రమో [illegible] సంపత్తికూడా అంత పవిత్రమని ఎన్నికల ప్రణాళిక ఉద్ఘాటిస్తున్నది. కాంగ్రెసువాదులంతా ఈ సిద్ధాంతాన్ని విస్మరించకుండా ఉండగలిగితేనే కాంగ్రెసుకు ప్రతిష్ట అనేది నిలుస్తుంది. కాంగ్రెసు వాదులలో ఆదర్శాలపట్ల పూర్వం ఉన్న నైశిత్యం కాస్త మరుగునపడ్డది. ఇప్పుడిది తిరిగి ప్రకాశవంతం కావాలి. పండిత నెహ్రూ దానికే ప్రయత్నిస్తున్నాడు. ఆయన ప్రతిఉపన్యాసంలోనూ, ఈభావమే ద్యోతక మవుతున్నది. కాంగ్రెసువాదులందరూ నెహ్రూ సందేశమును శిరసావహించెదరుగాక.

పరిశ్రమల నిర్వహణలో ప్రభుత్వ స్వామ్యం

ప్లానింగ్ కమిషన్‌తో గోర్వాలా అభిప్రాయభేదం

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, జులై 18: ప్లానింగ్ కమిషనుకూ, దాని సలహాదారూ, ఆర్థిక నిపుణుడూ అయిన శ్రీ ఎ. డి. గోర్వాలాకూ పారిశ్రామికాభివృద్ధి విషయంలో ప్రధాన అభిప్రాయభేదం ఉన్నట్లు కనిపిస్తున్నది.

ప్లానింగ్ కమిషన్ పథకంప్రకారం తొలి సంవత్సరంలో అత్యధిక భాగాన్ని వ్యవసాయం, నీటిసారుదల, విద్యుచ్ఛక్తి, గృహపరిశ్రమలు, సాంఘిక సహాయ కార్యక్రమాలకు వినియోగం కావలసి ఉన్నందువల్ల, పారిశ్రామికాభివృద్ధికి కావలసిన ధనంలో అధిక భాగం పెంటు పెట్టుబడిదార్లవల్ల లభించక తప్పదని ప్లానింగ్ కమిషన్ వాదిస్తున్నది. కాని ప్రభుత్వ పారిశ్రామిక నిర్వహణ సమస్యమీద ప్లానింగ్ కమిషన్‌కు సమర్పించిన నివేదికలో గోర్వాలా ఈవిధంగా వాదిస్తున్నారు:

"ప్రస్తుత పరిస్థితుల్లో మన దేశానికి ప్రభుత్వ స్వామిక పన్నివస్థలు సక్రమంగా నడపటం ఎంతో అవసరం. యుద్ధం అయినప్పటినుంచీ వివిధ వైఖరులనూ పరిశీలించి మాడగా, పోను పోను పారిశ్రామికాభివృద్ధి భాధ్యత ప్రభుత్వంమీదనే పడగలదని తెలుస్తుంది. దీనికి కారణం అధిక పన్నుల వల్ల పెట్టుబడి ఏర్పడకపోవటం కావచ్చు లేదా ఇంచలు అక్రమ పద్ధతుల్లో ధనాన్ని సేకరించిన పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టటానికి వెనకాడటమే కావచ్చు. ఏదయినప్పటికీ, పెట్టుబడిలో అధికభాగం కనీసంప్రారంభదశలో ప్రభుత్వమే పెట్టవలసి ఉంటుందనటానికి సందేహంలేదు.

కీలక పరిశ్రమల ప్రాధాన్యత

పరిశ్రమల అభివృద్ధికి పెట్టుబడి పెట్టే పనిని పెట్టుబడిదారు పూర్తిగా మానుకున్నట్లు కనిపిస్తున్నది. అథవా పెట్టినా, ఎక్కువలాభం వచ్చే నిత్యవాడకపు వస్తువుల పరిశ్రమలలో పెడుతున్నారు. అయితే మనకు ప్రస్తుతం కావలసినదికీలక పరిశ్రమలు. దీర్ఘకాల పెట్టుబడులకు పరిమితి లాభాలు మాత్రమే బాటిమీద రాగలవు. కీలక పరిశ్రమలు ఏర్పడినప్పుడే మిగిలిన పరిశ్రమలన్నీ అభివృద్ధి అయి, ప్రజల జీవితి పరిస్థితులు అభివృద్ధి కాగలవు. అందువల్ల వాటి భారాన్ని ప్రభుత్వం వహించక తప్పదు.

ఆ కీలక పరిశ్రమల ఉత్పత్తి నాణెంగా ఉండటానికి, నిర్వహణలో పొదుపును సాధించటానికి తగినట్లుగా ప్రభుత్వ నిర్వహణను ఏర్పాటు చేయాలన్నది ఆ తరవాత వచ్చేప్రధాన సమస్య. అంటే పరిశ్రమ నిర్వహణకు సమర్థులుగా ప్రభుత్వ సిబ్బందిని-డైరెక్టర్లు, మేనేజర్లు, నిపుణులు మొ॥-తయారు చేయటమన్నమాట. ఇది ప్రభుత్వానికి కొత్త విధ్యుక్తధర్మం. ఇందులో ప్రధానాంశంమంత్రి [illegible] నష్టం రాకుండా. నిర్వహణా నైపుణ్యానికు భంగం రాకుండా, ఏర్పాట్లు చేయటమే."

వ్యక్తిస్వామిక రంగంపై కమిషన్ అభిప్రాయం

అయితే అసలు విషయంలో పుర్వయాలకూ తేడాలేదు. గోర్వాల ప్రధాన కర్తవ్యం ప్రభుత్వ నిర్వహణకు ఉత్తమ సూత్రాన్ని సూచించటం, కమిషన్ కర్తవ్యం ప్రజలపరిస్థితులను అభివృద్ధి పరచటం దీనిని వ్యక్తిస్వామిక పరిశ్రమల నిర్వహణద్వారా సాధించటానికి కమిషన్ నిశ్చయించినది.

అయితే అవ్యక్తిస్వామిక పరిశ్రమల నిర్వహణ ఏవిధంగా ఉండాలో ప్లానింగు కమిషన్ ఈవిధంగా సూచిస్తున్నది:

"ప్రస్తుతం వ్యక్తిస్వామిక సంస్థలను నడుపుతున్న మానేజింగ్ ఏజంట్ల పద్ధతి పరిశ్రమల అభివృద్ధికి చాల హానికరమని ఇటీవల తెలియవచ్చినది. దానిపిషయమై కంపెనీ లాకమిటీ పరిశీలిస్తున్నది. ఈలోపుగా, ఇతర సంస్థల ఆధిపత్యాన్ని ఎవ్వరూ చేజిక్కించుకొనకుండా నివారించటానికి భారీ ఎత్తుమేర్ల కొనుగోలు అరికట్టబడుతున్నది"

నేపా మిల్లుకు ప్రణాళికలో స్థానం

నాగపూర్, జులై 15: న్యూస్ ప్రింటులతయారీకోసం మధ్యప్రదేశ్‌లో తలపెట్టబడిన నేపామిల్లుకు ప్లానింగ్ కమిషన్ తన పంచవర్ష ప్రణాళికలో స్థానం ఇచ్చినది. దీనికి కేంద్ర ప్రభుత్వముచే మొదటిసం॥ 95 లక్షలు, రెండో ఏడు 105 లక్షలు అప్పుగా ఇవ్వబడుతుంది. ఇది ఏడాదికి 24 వేల టన్నులు ఉత్పత్తిచేయాలని ఉద్దేశించబడినది.

ఆహారోత్పత్తి పథకాలు

న్యూఢిల్లీ, జులై 15: మద్రాసు, పెప్సూ, పశ్చిమ బెంగాల్, బిహార్ మొదలైన 17 రాష్ట్రాల్లో 1951 జూన్ నెలలో భారతప్రభుత్వం 74 ఆహారోత్పత్తి పథకాలను మంజూరు చేసినది. మొత్తం 89 లక్షల రూపాయలు మంజూరు అయినవి. 181 వేల టన్నుల ఆహారం ఉత్పత్తి కావలదని తెలుస్తున్నది.

దేశంలో ఎక్కువ భాగంలో వెల్లంధరలు గరిష్ట స్థాయిలవున్నా (మణుగు 19 మొదలు 25 వరకు) తిక్కువగానే ఉన్నవి. (యు. పి. ఐ.)

లియాకతాలీ ఆరోపణ

ఢిల్లీ వర్గాల విమర్శ

న్యూఢిల్లీ, జులై 16: పాకిస్తాన్ పరిహద్దులవద్దనుంచి భారతీయ సైన్యాలను తప్పనిసరిగా తరలించాలని లియాకతాలీఖాన్ పంపిన తంతివార్త ఢిల్లీలో ప్రభుత్వ కార్యాలయానికి నిన్న రాత్రి బాగా ప్రొద్దుపోయిన తర్వాత అందింది. ఈ తంతివార్త గురించి అధికారిత్వ ఇంతవరకు ఎట్టి వ్యాఖ్యానం వలువడలేదు. ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ అప్పటికింకా బెంగుళూరులోనే వున్నందువల్ల ఈ తంతివార్త న్యూఢిల్లీ నుంచి తిరుణాము బెంగళూరుకు మళ్లించబడింది. పండిట్ నెహ్రూ బెంగుళూరునుంచి తిరిగి రాగానే లియాకతాలీఖాన్‌కు ప్రత్యుత్తరం పంపించగలడని అనుకుంటున్నారు.

ఇది అలావుంచి, రాజకీయ పరిశీలకులు ఈ సందర్భంలో చేస్తున్న వ్యాఖ్యానం ఏమిటంటే, పాకిస్తాన్ ప్రభుత్వం కొన్ని నెలలనుంచీ, ఇండియామీద నానా దుష్ప్రచారాలు సాగిస్తూ, ముస్లింలను హిందువులపై జిహాద్‌కు ప్రారంభించమని పురికొల్పుతోంది. అంతేగాక, పాకిస్తాన్ రాజకీయ వేత్తలు పలువురు "కాశ్మీర్‌ను విమోచించాలనీ," ఇండియాతో యుద్ధంచేసి తీరాలనీ బహిరంగ సభావేశాల్లో కూడా నొక్కి వెబుతూ వచ్చారు. దీనికితోడు కాశ్మీర్ యుద్ధ విరమణ సరిహద్దును పాకిస్తాను సైనికులు అనేక పర్యాయాలు పుల్లంఘించటం కూడా జరిగింది. ఈ పరిస్థితుల్లో ఈ జిహాద్ ప్రచారాన్ని ఇక కేవలం బెదిరింపుగా తీసుకోవటానికి వీలులేదనీ, భారతప్రభుత్వం తన సరిహద్దుల సంరక్షణకు తగిన కట్టుదిట్టాలు చేసుకున్నదీ అంటే అందులో ఆశ్చర్య పడవలసిందేమీ లేదనీ, రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. అసలు పరిస్థితులు ఇలావుండగా, పాకిస్తాన్ శాంతి భద్రతలకు భారతదేశంవల్ల తీవ్రప్రమాదం ఏర్పడిందనీ లియాకతాలీఖాన్ ఇప్పుడు ప్రచారంచేయటం విస్మయజనకంగానున్నా నిజానికి ఇందులో కొత్తదేమీలేదు. ఏమంటే ఇది పాకిస్తాన్ అవలంబిస్తున్న అనాదిధోరణికి అనుస్యూతంగానే వుంది. భారతదేశం తాపై యెవ్వరినీదాడి కయ్యానికి గాలుదుమ్మదనీ ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ అనేకపర్యాయాలు స్పష్టంచేసివున్నారు. కానీ ఇండియాలో అంతర్భాగం అయిన కాశ్మీర్‌మీద ఎవరైనా దండయాత్రకు దిగితే, అది ఇండియామీద జరిపిన దండయాత్రగానే తాను పరిగణిస్తానని పండిట్ నెహ్రూ హెచ్చరిక చేసాడు. ఇటీవల పాకిస్తాన్ చేస్తున్న చర్యలుచూస్తే పాకిస్తాన్‌కు [illegible] ఏదో దాడిచేయదలంచివున్నట్లే [illegible] ప్రధానాంశంగా [illegible] స్పష్టం అవుతున్నది.

లియాకతాలీఖాన్ ప్రసంగంలో అన్నంటే, విస్మయ జనకమైన విషయం ఏమిటంటే, యుద్ధ నిషేధ ఒడంబడిక చేసుకోవాలని పండిట్ నెహ్రూ ప్రతిపాదించి యుండిగా, అది తానే ప్రతిపాదించానని, పండిట్ నెహ్రూయే ఆ ప్రయత్నాన్ని పడనివ్వలేదని అనటం. ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ లియాకతాలీఖాన్ ప్రసంగానికి బహిరంగంగా కూడా సమాధానం ఇవ్వగలడని అనుకుంటున్నారు.

కమ్యూనిస్టు వామపక్షాల ఐక్యత

పూనా సమావేశ నిర్ణయాలు

పూనా, జులై 15: భారతీయ కమ్యూనిస్టుపార్టీ తెలూరు బొంబాయి మహారాష్ట్ర కమిటీ ప్రతినిధులున్నూ, సోషలిస్టుపార్టీనుంచి చీలిపోయిన కొందరు సభ్యులున్నూ, రైతు కార్మికుల పార్టీ ప్రతినిధులున్నూ రెండు రోజులుగా ఇక్కడ సమావేశమై ఎన్నికల్లో సంయుక్తంగా పోటీ చేయటానికి నిశ్చయించారు; ఎన్నికల నిర్వహణలో 8 పక్షాల మధ్య సహకారాన్ని సాధించేందుకు ఒక అనుసంధాన సంఘాన్ని ఏర్పాటు చేయాలనీ, ఈ సంఘంలో ఒక్కొక్క పార్టీతరపున ఇద్దరేసి ప్రతినిధులను నియమించాలనీ, నిర్ణయించబడింది. ఈ కమిటీ మూడు పక్షాలకు వర్తించేటట్టు ఒక ఎన్నికల ప్రణాళికను తయారుచేస్తుంది. జనరల్ ఎన్నికలలో బొంబాయిలోని అన్ని సీట్లకు పోటీ చెయ్యటానికి వీరు నిశ్చయించారు. ఈ సమావేశం రైతు కార్మికపార్టీ కార్యదర్శి ఎస్. ఎస్. మిరాజీకర్ అధ్యక్షతన జరిగింది. కమ్యూనిస్టుపార్టీ తరపున ఎస్. ఎస్. మిరాజ్కర్, ఎస్. వి. దేశ్పాండేగారలు సమావేశంలో పాల్గొన్నారు.

ఈ మూడుపక్షాల శ్రేణీ యూనియన్లను ఏకంచెయ్యాలని సభికులు అభిప్రాయపడ్డారు. జాయింటు పార్లమెంటరీ బోర్డుస్థాపన విషయమై అంగీకారం కుదరనట్టు తెలుస్తున్నది.

ఈజిప్టులోని భారతరాయబారి

కెయిరో, జులై 15: ఈజిప్టులో భారత ప్రభుత్వ రాయబారిగానున్న అసఫాలీ అమరు ఫైజీగారు నేడు భారత దేశానికి ప్రయాణమై వెళ్లారు. త్రోవలో ట్రాన్సుజోర్డాను సిరియా రాజ్యాలకు వెళ్లి వస్తారు.

విజయవాడ బెంచి మేజిస్ట్రేట్లు ఇండ్లసోదా

జడ్జిమెంట్లపైళ్లు పోయినందున అనుమానంపై పోలీసుల చర్య

విజయవాడ, జులై 16: ఈ పట్టణ పోలీసులు, యీ 13 వతేదీన యిటవలి ఆరుగురి ఘస్టుకోరు గౌరవ బెంచి మేజిస్ట్రేట్లు యింట్లను, సెకండుక్లాసు బెంచి సెర్కులన్ గారి యిల్లును, సోదా చేశారు. జడ్జిమెంట్ల పైళ్లు కనిపించకుండా పోయినందున యీ సోదా జరుపవలసి వచ్చినట్లు పోలీసులు చెబుతున్నారు. సోదాలో సదరు జడ్జిమెంట్ల పైళ్ళేవీ దొరకలేదు. (స్వ. వి.)

మద్యనిషేధ చట్ట ఉల్లంఘన

నేరాలు: శిక్షలు

విజయవాడ, జులై 14: ఈ తాలూకా వైస్రాయపురి సబ్ మేజిస్ట్రేట్ పి. రామకోటయ్యగారు అక్రమంగా సారా సీసాలనుదగ్గరఉంచుకున్నారనే నేరంపై కొండిపెట్టి కోటయ్య, భీమటి ముల్లయ్య, చింతల సంకయ్య అనే వారికి, ఒక్కొక్కరికి రూ. 75/- జరిమానా, 6 వారాలు జైలు విధించారు. వీరిని యీ 10 వ కొండపల్లి దగ్గర హెడ్ కానిస్టేబుల్ ఎ. వి. రమణయ్యగారు పట్టుకున్నారు.

కొండపల్లి

జేడినీటి కాపు సీసాలల్లో సారా దాచుకొని ఉన్నారనే నేరంపై యం. నాగేశ్వరరావు, జి. రామస్వామి అనువారికి కూడా మేజిస్ట్రేటుగారు మూడు నెలల ఖైదు, పైడయ్య, బాలకోటయ్య, లక్ష్మయ్య, షేక్ అన్సారి, బి. చార్లి అనే వారిని తలొక రెండునెలల ఖైదు విధించారు. వీరిని జులై 11 నాడు సబ్‌ఇన్‌స్పెక్టర్ యన్. వెంకటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ ఎ. వి. రమణయ్యగార్లు ఎలప్రోలు గేటుదగ్గర పట్టుకున్నారు.

టెహరాన్‌లో అశాంతి

(1 వ పేజీ తరువాయి)

తీసుకుని వచ్చాను. సంప్రదింపుల ఫలితాలను ప్రెసిడెంట్ ట్రూమన్‌కు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వుంటాను." అని ఆయన వెల్లడించారు.

ఆయన ఇంకా ఈ కింది అంశాలను వెల్లడించారు.

"నేను టెహరాన్‌లో ఎంతకాలం ఉండేదీ చెప్పలేను. నేను ఉండటం వల్ల ఎంతవరకు ఉపయోగం ఉంటుందో అంతవరకూ ఉంటాను. ఫలానా పద్ధతిలో నేను సంప్రదింపులు జరపాలన్న నియమంలేదు. సౌహార్దమయినంతముందిని కలుసుకుని, వ్యవహారాన్నిగురించి వీలయినంత వరకూ తెలుసుకొనటానికి ప్రయత్నిస్తాను.

బ్రిటిష్ ప్రతినిధులు నన్ను కలుసుకోవాలని కోరితేనూ వారిని కూడా కలుసుకుంటాను. తరగ వాళ్ళోటప్పుడు తప్పకుండా లండన్ వెళ్ళి, నూనె సమస్యనూ, తదితర సమస్యలనూ చర్చిస్తాను.

నూనె జాతీయకరణ సిద్ధాంతానికి బ్రిటన్ అంగీకరించినదని నేను గమనించాను. ఒప్పందం కుదరటానికి ఆధారం ఉన్నదని ఇది నూచిస్తున్నది."

బ్రిటిష్ రాయబారి పెద్దగా ఆయన సిబ్బంది, ఆంగ్లో ఇరానియన్ కంపెనీ ప్రతినిధి పెడాన్ ఈయన్ను కలుసుకున్నారు. ఈయన పర్షియా రాజధానికి వెళ్లినప్పుడు ప్రదర్శనదారుల వల్ల ఎటువంటి అవాంతరాలూ సంభవించలేదు."

పర్షియా సరిహద్దుల్లో రష్యన్ సేనలు

టెహరాన్, జులై 15: పర్షియా ఈశాన్య సరిహద్దుల్లో సోవియట్ సేనలు సమీకరించబడుతున్నట్లూ, కాస్పియన్ సముద్ర తూర్పు తీరపు రేవు పట్టణం అస్తారాలో రష్యన్ సైనికులు లారీలలో వచ్చి దిగుతున్నట్లూ అభిజ్ఞ పర్షియన్ వర్గాలు నేడు తెలియజేశారు.

టెహరాన్ ప్రాంతంలో సైనికశాసనం అమలు

టెహరాన్, జులై 16: పర్షియా ప్రభుత్వం ఈ రోజున టెహరాన్ ప్రాంతంలో సైనికశాసనం అమలు పరచినది. నిన్న వ్యతిరేకప్రదర్శనాలు జరిపినవారికి, సాయుధబలాలకు జరిగిన సంఘర్షణలు కారణంగా ప్రభుత్వం యీ చర్య తీసుకున్నది. నిన్నటి సంఘర్షణలలో నలుగురు హతులయినారు. 70 మందికి గాయాలుతగిలినవి.

పర్షియా మంత్రివర్గం గతరాత్రి జరిపిన అత్యవసర సమావేశంలో సైనిక శాసనం అమలుపరచడానికి నిర్ణయం జరిగినది. ఈ నిర్ణయాన్ని పార్లమెంటు ఆమోదించవలసి వున్నది.

ఎవరెల్ హారిమన్ యీ రోజున ప్రధాని డాక్టర్ మొసాదిక్‌ను కలుసుకుని 15 నిముషాలసేపు సంభాషణలు జరిపారు. అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ పంపిన లేఖను కూడా ఆయన మొసాదిక్‌కు అందచేశారు.

శ్రీమతి అసఫాలీ కొత్తపార్టీ

అమృత్సర్, జులై 16: తాకొక కొత్త సోషలిస్టు వామపక్షవర్గాన్ని స్థాపించినట్లున్నూ, పంజాబు, పాటియాలా, తూర్పు పంజాబు సంస్థానాలయూనియన్ హిమాచల్ ప్రదేశ్‌లలో దీని శాఖలు ఏర్పాటు చేయబడతాయనీ వచ్చే ఎన్నికల్లో కొత్తపార్టీ పోటీ చేస్తుందనీ శ్రీమతి అసఫాలీ నిన్న ప్రకటించింది.

'22-వ తేదీలోగా నిర్ణయం వెల్లడిస్తాను'

శ్రీ కిద్వాయి ప్రకటన

మద్రాసు, జులై 16: ఇండియా ప్రభుత్వ ఆంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ రఫీ అహమ్మద్ కిద్వాయి గత రాత్రి పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ శ్రీ ప్రకాశంపంతులు గారి విగ్రహావిష్కరణకు జులై 22 నేదీన విజయవాడ వచ్చేలోగా కాంగ్రెసులో ఫుంజేది లేనిదీ తెలియజేస్తాడనని చెప్పారు. శ్రీ కిద్వాయి ఢిల్లీకి తిరిగి వెడుతూ బెంగుళూరునుండి ఇక్కడికి వచ్చారు.

బెంగుళూరు రహస్య సమావేశం గూర్చి అడుగగా ఐక్యతా తీర్మానానంతరం కార్యవర్గం ఏమిచేయనుందో నాకేమీ తెలియదని కిద్వాయి అన్నారు. పదినిముషాలు మాత్రము ప్రధాన మంత్రితో బెంగుళూరులో మాట్లాడినానని చెప్పారు.

ఏ. ఐ. సి. సి. సమావేశానికి హాజరయ్యారా అని అడుగగా "ఇలో కైగా "హాజరయ్యాను, రిజిస్టరులో సంతకం కూడా చేశాను" అని అన్నారు.

ఏ. ఐ. సి, సి ఆమోదించిన తీర్మానం కాంగ్రెసునుండి వైదొలగదలచిన వారిని వుంచేటట్లుగా లేదని కిద్వాయి అన్నారు.

కార్యవర్గంలో చేరవలసిందని ఆహ్వానం వచ్చిందాయనీ కార్యవర్గ పునర్నిర్మాణం విషయంలో మీకేమైనా నిశ్చితాభిప్రాయ మున్నదా యని అడుగగా "పునర్నిర్మాణం ఏమైనా వుంటుందా?" యని ఎదురు ప్రశ్న వేశారు శ్రీ కిద్వాయి. కాంగ్రెసు ఎన్నికప్రణాళిక చాలా బాగుందని కూడా చెప్పారు.

శ్రీ రఫీ అహమ్మద్ కిద్వాయి వారివంట వచ్చిన పునరావాస మంత్రి శ్రీ ఎ. పి. జైన్ గత రాత్రి విమానంలో ఢిల్లీ వెళ్లారు.

ఆదోనిలో తీవ్ర మతకలహం

16 మందికి గాయాలు

ఆదోని, జులై 16: ఇచ్చట నిన్న ఉదయం ఉభయ మత వర్గాలమధ్య తీవ్రమైన కలహం సంభవించింది. తత్ఫలితంగా ఒక మతవర్గానికి చెందిన 4 గురు మరో మత వర్గానికి చెందిన 12 మంది గాయపడ్డారు. స్థానిక హాస్పిటల్‌లో చేర్చిన ఒక క్షతగాత్రుని పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ కలహం కారణము విచారించగా యీ దిగువ సమాచారం తెలియవచ్చింది.

నిన్న ఉదయం 10 గంటలవేళ, స్థానిక ప్రభాకర టాకీసు అడ్వర్టయిజుమెంటు బండివాళ్ల మేళతాళాలతో మెహర్‌ను సీదు ముందుగా వెడుతుండగా [illegible] వర్షినియా పొగాకును వేయు [illegible] వాళ్లను తీవ్రంగా [illegible] గాయపరచారట. గాయపడిన బండివాళ్లు, తమ సినీమాహాలు మేసేజరు వద్దకు వెళ్లి జరిగిన సంగతి చెప్పుకొన్నారు. హాలు మేనేజరు ఫిర్యాదు చేయుటకు పోలీసు సేదషన్‌కు వెళ్లగా యీ ఉదంతం తెలుసుకొని, యింకో మతవర్గంవారు జుమ్మా మసీదుపై దాడి చేశారు. ఉభయ మత వర్గాలు పరస్పర విద్వేషాన్ని వెళ్లగక్కుతూ, పెద్దగా నినాదాలు చేశారు. కొద్ది సేపట్లో పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరుగారు ఆ స్థలానికి వచ్చి మసీదుచుట్టూ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కొంత సేపటిలో ప్రశాంత స్థితి యేర్పడింది. ఇంతలో ఒక మతవర్గానికి చెందిన వ్యక్తి పోలీసు బందోబస్తునుండి తప్పించుకొని ఎదిరి మతవర్గాన్ని నిందిస్తూ కేకలు వేయసాగాడు. నిందింపబడిన మతవర్గంవారు రెచ్చిపోవడంచే గలభా ప్రారంభమైంది. పోలీసులు చెదరించుటకుగాను గాలిలో తుపాకులు ప్రేల్చారు.

ఈ లోగా భవానీపేట ప్రాంతం నుంచి ఒక మతవర్గంవారు రాళ్లు విసరటం ప్రారంభించారు. మసీదుపై దాడికి వచ్చిన మతిస్థుల సమూహాంతము వారిని రక్షించే నిమిత్తం ఆ ప్రాంతానికి వెళ్లారు. ఉభయ మతవర్గంవారు ఒకరిపై ఒకరు విస్పులు విడిగా రాళ్లు ప్రయోగించుకొన్నారు. ఈ సంఘర్షణ జరుగుతున్న సమయంలో కొందరు రౌడీలు కొన్ని యిండ్లను సోచుకొన్నారు. తిరువాతి పోలీసులు లారీలో వచ్చి నలుపీధులూ తిరిగి ప్రజలందరూ యిండ్లలో ఉండిపోవాలని హెచ్చరించారు.

స్థానిక సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు, న్యాయ, కార్యనిర్వాహక శాఖల తాలూకు సబ్ మేజిస్ట్రేట్లు తమ సీలుదారు వచ్చి సబ్‌ఇన్‌స్పెక్టర్ దగ్గర వాజ్ఞాపత్రం తీసుకున్న పిమ్మట 144 సెక్షన్ క్రింద ఉత్తర్వు జారీచేశారు. రిజర్వు పోలీసుదళం మధ్యాహ్నం 3 గం. యిచటికి వచ్చింది. కొద్ది సేపటికి అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటుగారు కూడా వచ్చారు. రాత్రి పట్టణం నలువీధులూ చుట్టి వచ్చారు. డివిజనల్ మేజిస్ట్రేటుగారు, ఉభయ మత వర్గనాయకులతో సమాలోచించారు. ఈకలహానికి కారకులు ఎవరైనప్పటికీ తీవ్రంగా శిక్షిస్తామని చెప్పారు. స్వ. వి.

సీతారామ రెడ్డిగారు

మద్రాసు, జులై 16: రివిన్యూ మంత్రి శ్రీ సీతారామారెడ్డిగారు యీరోజు నుండి 20 నేదీన బొంబాయివచ్చి 21 నేదీన మద్రాసు చేరుదురని ఇక్కడికి వచ్చిన వర్తమానంవల్ల తెలుస్తోంది.

ఐక్యతా తీర్మానానికి ఏ. ఐ. సి. సి. ఆమోదం

(1-వ పేజీ తరువాయి)

ప్రకటించినవారితోగాని నింపవచ్చునని తెలుస్తున్నది.

మొత్తంమీద బెంగుళూరు ఏ. ఐ. సి. సి. లో అంతా అనుకున్నట్లు కాంగ్రెస్ చితికిపోకుండా సోష్టవంగా బయటపడింది. ఇందుకు పండిట్ నెహ్రూ ఈదాత్తి నాయకత్వమే కారణమని పలుకుబడిగల కాంగ్రెస్ వాదులంతా అంటున్నారు. కాంగ్రెస్ అధ్యక్ష స్థానాన్ని తానే అలంకరించి, కాంగ్రెస్‌ను కాపాడటంఅవసరమున్న ప్రస్తుత ఈ రహస్య సమావేశంలో వచ్చినప్పుడు, దీనికి ప్రత్యుత్తరంగా మరికొందరు కాంగ్రెస్ అధ్యక్షులనిలో తమకుగల విశ్వాసాన్ని ప్రకటిస్తూ ఒక ప్

బొంబాయి వెండి బంగారు మార్కెటు

బొంబాయి, జులై 16: నేటి మధ్యాహ్నం బంగారం బొంబాయి ఔన్సు-బంగారు మార్కెటు ధరలు ఔన్సు (100 తు) రు 199-0-0, బంగారం (తు 1 కి) రు 112-12-0, సావరిన్ 1 కి రు 76-12-0.

అమ్మకము

రాబోవు షిప్‌మెంటు నుండి జులై లేదా ఆగస్టు చివరలగా సరసమైన ధరలకు యానాన్ 4,8, 10 హెచ్. పీల ఫార్వార్డు అంగుళాలకు 27-7-51 వరకు ఆఫరులిచ్చియుంటాను. వివరములకు: బి.చంద్రకాంత్ అండ్ కో., 2/156 రోడ్డు, మద్రాసు - 1.

సదరన్ రైల్వే

వ్రాయని కాళీ గుడ్సు రైల్వే రశీదు పోయి

పాల్టు కొరకు సప్లయి చేసుకొని లోకల్‌గను యితర ఇండియన్ రైల్వేలకు తూగానూ బుక్కింగుకు లైన నం. 1500-99 గల గుడ్సు టాప్ రశీదు బుక్కు నుండి నం. 621 గల ఫారమును యొక్క వ్రాయని కాళీ రిసీదు భాగము కనపడుటలేదని రిపోర్టు చేయబడినది. నం. 537 గల గుడ్సు రశీదు ఫారమునుదీనూ అంగీకరింప గూడదని రైలుకు హెచ్చరిక చేయడమయినది. చీఫ్ గుడ్సు యల్ సూపరింటెండెంటు.

కావలెను

గవర్నమెంటు ఉద్యోగములో 24 సంవత్సరాలు పైన వైశ్య యువకునకు రూపవతి యగు ఆర్యవైశ్యబాలిక కావలెను. వివరములకు బాక్సు నం. 5/1323 C/ఆంధ్ర పత్రిక, మద్రాసు.

నోటీసు

పరిశ్రమిక, వాణిజ్యశాఖ

మోటారు కారు, ఫోర్డు 8, 1935 మాడల్, ఒక చెవ్రలారీ 1940 మాడల్ (రెండూ పనిచేయడంలేదు) రాజమండ్రి పేపర్ మిల్సువద్ద విడివిడిగా 1-వ సం॥ ఆగస్టు 1-వ తేదీ సా. 5 గంటలకు వేలం వేయబడును. పాట పాడదలచినవారు కారును లారీని చూడ తేదీ ముందుగా తనిఖీ చేసుకోవలెను. ఇంకను వివరము లేవైనా కావలసి యున్నయెడల రాజమండ్రిని ఆంధ్ర పేపర్ మిల్సు జనరల్ మేనేజరునుండి తెలిసికొనవచ్చును.

గలదని రాజీయవర్గాలవారు పేర్కొన్నారు. ఆరోజు కామర్సు డైరెక్టరు.

రేడియోలు

డ్రై బ్యాటరీ ఏసి/డిసి-7-వాల్వు ఆర్ సివి లైసెన్సు కలిగినవి, 8 బ్యాండ్ ఆల్ వరల్డు అమెరికన్ పోర్టబుల్ రేడియోలు, కొద్ది స్టాకులు వున్నవి. చాక. ధరల జాబితా ఖరీదు రు 5/95/-లు అమ్మకం ధర రు. 298/- నికరం. టెలిగ్రాయివ్వండి. Manocha Ltd. 61, The Mall, Lucknow.

మదనకామేశ్వర లేహ్యం

ఇది మేహములు, నిక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, మొదలగు వాటిని ఖండించి, మంచి బలమును వీర్యపుష్టత్వమును కలిగించుటలో అద్భుతమైనది 2 డబ్బీలు డాలను. 20 తులముల డబ్బి రు. 2 పోస్టేజి ప్రత్యేకము.

పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద నమూజం, పెరిదేపి,
(నెల్లూరుజిల్లా)

అమృత ప్రాశం

సర్వమేహములు, మేహపొడలు, జిల్ల, పీడ, చర్మవ్యాధులు, మలబద్ధము, కీళ్లనొప్పులు, నడుము నొప్పులు, కాళ్లు చేతులు మంటలు, తిమ్మిరెలు మొదలగునవి తగ్గించి, రక్తమును శుద్ధిపరచి, వృద్ధినొందించును. 20 తు డబ్బా రు. 8/8/-.

వైద్య దూబగుంట సుబ్రహ్మణ్యం
ఫండియన్ మెడికల్ హౌస్
బకింగ్ హాంపేట - విజయవాడ. 2.
(లక్ష్మీ టాకీసు వద్ద)

గర్భిణి స్త్రీలు

సుఖప్రసవమునకు, ఆరోగ్యవంతానము కలుగుటకు "అమృతాంజనము మాత్రలు" వేడుపొందండి. వేపిల్లు, వికారము, నిస్సత్తువ తగ్గిస్తుంది. అన్నము హితవు పరుస్తుంది.

చంటిపిల్లల

విరేచనాలు & స్ప్లీను వ్యాధులు, అజీర్ణాలను "ఉదరాంతకి" తగ్గిస్తుంది. అంతేకాదు - కష్టంగా నొప్పితో విరేచనమునుట, ఆకలి, పాలుకక్కుట, కడుపుబ్బు తగ్గించి ఆరోగ్యం కలుగజేస్తుంది.

శ్రీ భుజంగరావు వైద్యశాల,
తాళ్లరేవు-తూర్పు గోదావరి.

రాష్ట్రవార్తలు

విజయవాడ

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తల సమావేశం యిక్కడ యిటీవల జరిగింది. అఖిలభారత ఫెడరేషన్ వారి తీర్మానాలను కొద్ది సవరణలతో ఆమోదించారు. మహాసభను నవంబరు మాసంలో ఏర్పాటు చేయనిశ్చయించుకొన్నారు.

పాలకొండ

స్థానికబోర్డు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి. గోపాలరావుగారి బదిలీసందర్భంలో ఈ 9 న వీడ్కోలుసభ జరిగింది. అల్లౌన దాసోదర రావుగారి అధ్యక్షతను జరిగిన ఈ సభలో కె. కమలనాభము, కె. దిగుమణి గార్లు ప్రసంగించారు. ఆ సందర్భంలో వచ్చిన భాసురు సత్యనారాయణపట్నాయక్ గారికి స్వాగతమిచ్చారు. వి. జగన్నాథంగారి వందనాలతో సభ ముగిసింది.

బుక్కపట్టణం

సత్యసాయిబాబా బోర్డు హైస్కూలు విద్యార్థుల వసతిగృహాన్ని పంచాయితీబోర్డు అధ్యక్షుడు సుంకు సుబ్రహ్మణ్యంగారు యీ 8 న ప్రారంభించారు. సభకు డా॥ జి. జ్ఞానసూరుడు గారు అధ్యక్షత వహించారు.

అమలాపురం

ఈ తాలూకా ఎయిడెడ్ ఎలిమెంటరీ బాల బాలికల పాఠశాలల టీచర్ మానేజర్ల సంఘ సమావేశం యిక్కడ ఎస్. జి. శేషుగారి అధ్యక్షతను ఇటీవల జరిగింది. అన్ని బాపతుల పాఠశాలల విద్యార్థులకూ మధ్యాహ్నపు భోజనం పెట్టించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. వుపాధ్యాయులకు రు 5/-లు అదనపు వేతనాన్ని తాము యిచ్చుటలేదనీ, ప్రభుత్వమే ఈయవలసిందనీ తీర్మానించారు. నిర్బంధ ప్రాథమికవిద్య అమలులో వున్నతావులలో అర్ధ గ్రాంటులు సకాలములో ఇప్పించమని కోరారు.

కొండాపురం

కుమారస్వామి రెడ్డిగారి అధ్యక్షతను యీ 8 న యిక్కడ బహిరంగ సభ జరిగింది. జి. హనిమిరెడ్డి, కె. సుంకిరెడ్డిగార్లు రాబోయే ఎన్నికలలో అన్ని పక్షములవారికీ సమానావకాశాలను కల్పించవలసిన అవసరాన్ని గూర్చి ప్రసంగించారు. ఈశ్వరరెడ్డిగారి వందనాలతో సభ ముగిసింది.

గురజాల

ఈ 9 న యిక్కడ గుర్రం జాషువా కవిగారి అధ్యక్షతను జరిగిన సభలో పల్నాటి విద్యార్థులు కావూరి వెంకయ్య గుర్రం మల్లయ్యగార్లను సన్మానించారు. పరభాచారి, తిరువీధుల పాంబయ్య, పల్నాయి హనిమిరెడ్డి, కన్నెగంటి పద్మర్క కులప్పటి [illegible] వెంకయ్యగారు విద్యాభివృద్ధికిని, మల్లయ్యగారు చిత్రకళాభివృద్ధికిని చేసిన సేవను ప్రశంసించారు. బి. ప్రసాదరావుగారి వందనాలతో సభ ముగిసింది.

నర్సీపట్టణం

ఈ తాలూకా ప్రజాపార్టీ ప్రథమ మహాసభ కొత్తకోటలో యిటీవల ఉప్పాడి రంగబాబుగారి అధ్యక్షతను జరిగింది. గొతు లచ్చన్నగారు సభను ప్రారంభించారు. ఆ గ్రామప్రజలు మొత్తం రు. 1241/-లు విరాళమిచ్చారు. తాలూకాపార్టీ అధ్యక్షుడుగా యక్కల బుచ్చి రామలింగయ్య శ్రేష్ఠిగారు, కార్యవర్గ సభ్యులుగా మరి 15 మంది ఎన్నికైనారు. రాజా సాగి సత్యనారాయణ రాజుగారి మృతికి సంతాపం తెలిబుచ్చారు.

జమ్మలమడుగు

స్థానిక చేనేత సహకారసంఘ సర్వసభ్య సమావేశం యీ 10 న జరిగింది. నూతన సంవత్సరానికి డైరెక్టర్లుగా గ్రంథే బాలనారాయణశెట్టి, జవులకర్ వెంకటరమణరావుగార్లు మరి 7 మంది ఎన్నికైనారు.

నంద్యాల

స్థానిక తెలగ-బలిజ సంఘ సభ్యులు యీ 12 న సమావేశమై తమ సంఘాధ్యక్షుడుగా పి. నారాయణ, వుపాధ్యక్షుడుగా పి. వి. నారాయణ, కార్యదర్శిగా చింతల రామయ్య, కోశాధికారిగా వర్ధంశెట్టి జంబులన్నగార్లను కార్యవర్గ సభ్యులుగా మరి 21 మందిని ఎన్నుకొన్నారు. తమ సంఘ అభ్యున్నతిని గూర్చి పి. కోటయ్య నాయుడుగారు ప్రసంగించారు.

అనంతపురం

టి. కోదండరామారావుగారి అధ్యక్షతను యీ 12న యిక్కడ జరిగిన బహిరంగ సభలో విద్యార్థులకు ప్రవేశమియ్యటంలో ప్రభుత్వం విద్యాలయాధికారులకు పంపిన వుత్తరువులను వై. శేషగిరిగారు విమర్శించారు. 'ఫిట్టా' పద్ధతిని అవలంబించియైనా స్థానిక కళాశాలలో ఎక్కువ మంది విద్యార్థులను చేర్చుకోవలసిందిగా పప్పూరి రామాచార్లుగారు సూచన చేశారు.

కర్నూలు

ఈ 6న యిక్కడ జిల్లా జస్టిస్ పార్టీ సమావేశం యిటీవల బి. రామమూర్తిగారి అధ్యక్షతను జరిగింది. జిల్లా కలెక్టరు, జి. రామిరెడ్డి, జిల్లాబోర్డు అధ్యక్షుడు వై. మహాబలేశ్వరప్ప, మాపరింటెండెంట్ ఇంజనీరు వంకట్రామన్‌గార్లను గౌరవ సభ్యులుగా చేర్చుకొన్నారు. స్వంత భవన నిర్మాణానికి తగిన స్థలాన్ని నిర్ణయింప ఇ. జె. పేరేరా, టి. వి. కృష్ణారావుగార్లతో ఒక వుపసంఘాన్ని ఏర్పాటు చేశారు.

శాకతైలాలపై ఎగుమతి సుంకం

రద్దుచేయవలసిందిగా భారత వాణిజ్య సంస్థ అభ్యర్థన

గుంటూరు, జులై 9: శాకతైలాలపై ('వెజిటబుల్ ఆయిల్స్') చాలా హెచ్చు ఎగుమతి సుంకాన్ని విధించినందుకు ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్స్‌వారు తమ అసమ్మతిని ప్రభుత్వానికి తంతిమూలకంగా తెలియచేశారు. ఈ సుంకం మూలంగా నూనె తీసే పరిశ్రమ దెబ్బతినగలదనీ, బకాయిలు పడివున్న అనేక లావాదేవీలను గమనించియైనా సుంకాన్ని రద్దుచేయమనీ ప్రభుత్వాన్ని కోరారు. పూర్తిగా రద్దుచేయటం సాధ్యంకాకపోతే బకాయిలో వున్నవాటికైనా సుంకాన్ని వినాయించి, నామమాత్రంగా సుంకపు రేట్లను నిర్ణయించమని అర్థించారు.

శ్రీకాకుళం విశాఖలలో ఆహారస్థితి

శ్రీకాకుళం, జులై 14: విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో పర్యటించిన ఎన్. జి. రంగాగారు ఆజిల్లాల ఆహార పరిస్థితినిగూర్చి ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఇప్పటున్న రిలీఫ్ పాఫుల సంఖ్య రెండింతలుచేసి, పెద్దవారికి యిప్పుడిస్తున్న 2 ఔన్సుల బియ్యం ప్రమాణాన్ని 6 ఔన్సులగా చేయాలనీ, గోదావరి, కోరాపుట్టి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాల మధ్య ఆహార ధాన్యాల రవాణా నిబంధనలు సడలించాలనీ సూచించారు. ఇట్టి చర్యలు సత్వరమే అమలుజరుగకపోతే మితిలేని ఆకలిచావులు సంభవించే ప్రమాదం వున్నదన్నారు.

ఉద్యోగంకోసం మాజీ హవల్దార్ సత్యాగ్రహం

విజయనగరం, జులై 14: పూర్వం హవల్ దారుగా పనిచేసిన ఐ. ఎం. హేమచంద్రరావు అనేవ్యక్తి, జిల్లా పోలీసు కార్యాలయం ఎదుట నేటి ఉదయం 9-30 నుంచి ప్రాయోపవేశం ఆరంభించాడు. తనను 1946లో పనిలో నుండి తొలగించిన నాటినుండి నేటివరకు ఏజీవనోపాధీ దొరకక, సంసార భారాన్ని మోయలేక, నిరాశ చెంది ఆతడు సత్యాగ్రహాన్ని ఆరంభించాడు. అధికారులు తన కేదైనా వుద్యోగం యీయకపోతే ఆమరణాంతంయిలాగే సత్యాగ్రహం చేస్తానని దీక్షపూనాడు.

ప్లానింగ్ కమిషన్ నివేదిక

అమలాపురం, జులై 13: ప్లానింగ్ కమిషన్ నివేదికనుగూర్చి గుమ్మడిదల వెంకటసుబ్బారావుగారు దగువిధంగా వ్యాఖ్యానించారు.

"ఈ నివేదికలోని మొదటిభాగపు [illegible] 1498 కోట్లుకాగా, మద్రాసురాష్ట్రానికి అందులో రు. 137 కోట్లుమాత్రమే వినియోగపడగలవు. అంటేమొత్తంలో 10% కూడా ఈ రాష్ట్రానికి దక్కటంలేదు. అందులోనూ ఆంధ్ర జిల్లాలకు గాను ఖర్చుకాగలది రు. 80 కోట్లుమాత్రమే! ఇక పై ఆంధ్రజాతి అభ్యున్నతిని రూపొందించటంలో ఆంధ్ర నాయకులు ఎంతగా పేదబోయిందీ యీ ఒక్క విషయం ద్వారా వ్యక్తంకాగలదు." (స్వ. వి.)

న్యాయపతి నారాయణమూర్తి గారి మృతికి సంతాపం

విజయవాడ, జులై 18: స్థానిక పత్రికా రచయితల సంఘంవారు నేటి సాయంకాలం సమావేశమై "కైభారత్" పత్రికా సంపాదకుడు న్యాయపతి నారాయణమూర్తిగారి మృతికి సంతాపం ప్రకటించారు. చింతలపూడి పూర్ణచంద్రరావు, బాబిలాల గోపాలకృష్ణయ్య, ఫణిభూషణరావు, వైద్యుల శ్రీనివాసరావు, గుడిపాటి శ్రీహరికృష్ణ, కె. ఎల్. సింహగార్లు నారాయణమూర్తిగారి రచనా నైపుణ్యాన్ని ప్రశంసించారు. "వాహిని" పత్రిక కార్యాలయం కూడా సంతాప సూచకంగా నేడు మూసివేశారు.

మొగల్ రాజపురం గుహలు

విజయవాడ, జులై 15: మొగల్ రాజపురం గుట్టల నన్నిటినీ పసులగొట్టి నప్పటికీ, అక్కడి సమాధులకు వున్న పురాతత్వ ప్రాముఖ్యతకు భంగం రాకుండా పోషించగలమని కృష్ణా జిల్లా కలెక్టరు పి. ఎం. నాయక్‌గారు నిన్న జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో చెల్లడించారు.

చిత్తూరు

ఈ 11న యిక్కడ కేంద్ర పార్లమెంటు డిప్యూటీ స్పీకరు ఎం. అనంతశయనం అయ్యంగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో విద్యార్థులకు ప్రవేశమియ్యటంలో ప్రభుత్వం విద్యాలయాధికారులకు పంపిన వుత్తరువులను వై. శేషగిరిగారు విమర్శించారు. 'ఫిట్టా' పద్ధతిని అవలంబించియైనా స్థానిక కళాశాలలో ఎక్కువ మంది విద్యార్థులను చేర్చుకోవలసిందిగా పప్పూరి రామాచార్లుగారు సూచన చేశారు.

భైరవనగర పునరాక్రమణ

నేపాలీ తిరుగుబాటు నిర్మూలన

లక్నో, జూలై 14: నేపాలులోని భైరవనగరం విప్లవకారుల వశములో నుండి తిరిగి నేపాలు ప్రభుత్వ సేనల వశమైంది. భైరవనగర్ భుట్వాల్ జిల్లాకు ముఖ్యపట్టణం. పశ్చిమ నేపాలుకు అతి సింహద్వారం వంటిది. ఆ నగరంలోకి నేపాలు ప్రభుత్వ సేనలున్నూ, భారతీయ సైనికులున్నూ ప్రవేశించినవి.

కే. ఐ. సింగు ఇదివరలో విప్లవకారులలో చేరి నాయకుడైయుండేను. అతడే భైరవనగరంలో ప్రవేశించి భుట్వాల్ జిల్లాకు తానే గవర్నరునని ప్రకటించుకొన్నాడు. ఇతని వెంట ఇతని అనుచరులు 380 మంది ఉన్నారు. ఇతడు నిర్బంధ వాసంలో నుంచి తప్పించుకొని వచ్చి యీ పని చేశాడు. నేపాలు ప్రభుత్వం కోరిన మీదట సహాయార్థముగా భారత ప్రభుత్వ సేనలు పంపబడెను.

బ్రహ్మపుత్ర వరదలు

డిబ్రుఘర్, జులై 14: బ్రహ్మపుత్రానది, బ్రహ్మపుత్ర ఉపనదులు మరలపొంగి పొరలుతున్నవి. 48 గంటలలో బ్రహ్మపుత్ర 32 అడుగులు పొంగింది. నది ఉభయ పార్శ్వములు నీటిలో మునిగిపోయినవి. డిబ్రుఘర్‌కు చుట్టు, నది ఉత్తర తీరమునకును మధ్య రాకపోకలు యింకా ప్రారంభం కాలేదు. అధికారులు ప్రజలకు సహాయం చేస్తున్నారు. ఈ నదులు భూమిని హరించకుండా చర్యలు గైకొన వలసిందిగా ఆసామ్ ఉపమంత్రి వాగ్దానం చేశారు. ఒక్క డిబ్రుఘర్‌లో మే, జూన్ మాసాలలో బ్రహ్మపుత్ర 60 వేల గజాలభూమిని హరించింది.

చంద్రనగర్ మునిసిపల్ ఎన్నికలలో కొట్లాట

చంద్రనాగూరు, జులై 14: రేపు జరగనున్న మునిసిపల్ ఎన్నికల సందర్భంగా బయలుదేరిన కాంగ్రెసు ప్రచారపు మోటారు బండిమీద చంద్రనాగూరు రైల్వేస్టేషను వద్ద యివాళి సాయంత్రం ఎవరో అజ్ఞాతవ్యక్తులు రాళ్లూ రప్పలూ మొదలైనవి విసిరి గలాటా చేశారు. యీ గలాటాలో 9 మంది కాంగ్రెసు వాలంటీర్లకు గాయాలు తగిలాయి. గలాటా చేయడం మాత్రమే కాక, దుండగులు, బండిలో అమర్చి యుండిన లౌడ్ స్పీకరు కూడా ఎత్తుకుపోయారు. ఈ గలాటా వార్త తెలియబడగానే పోలీసులు వచ్చి శాంతి నెలకొల్పారు.

ఒరిస్సాలో అమ్మకంపన్ను రేట్ల మార్పు

కటక్, జులై 14: ఒరిస్సా ప్రభుత్వం అమ్మకం పన్ను రేట్లను మార్చారు. ఈ మార్పులు రేపటినుంచి అమలులోకి వస్తవి. రూపాయికి కానీ మొదలు అణావరకూ రేట్లు నిర్ణయించబడినాయి. అగ్గిపెట్టెలు, ప్రత్తినూలు, వీటికి కానీరేటు, మాంసం, చేపలు, రు 10 కి మించిన కిమ్మత్తుగల పట్టేతి నూలు గుడ్డ - వీటిమీద అర్ధణారేటు, ఇప్పుడు అణారేటు వర్తిస్తున్న అన్ని వస్తువులుకాక, లూబ్రికెంటులు, డీసెల్ ఆయిల్, యంత్రాలు, విడిభాగాలు, పనిముట్లు జనముతో తయారైన వస్తువులు, సున్నితం, అతిసున్నితం రకాలమిల్లు గుడ్డలు మొదలైన కొన్నింటికి కూడా అణారేటు విధిస్తారు. ఇవన్నీపోను మిగిలిన అన్ని వస్తువులకు 9 పైసలరేటు.

కటక్ కాలేజీ విద్యార్థులకు విద్యాశాఖ డైరెక్టరు హెచ్చరిక

కటక్, జులై 14: ఒరిస్సాలో కాలేజీ విద్యార్థులు రుసుము హెచ్చింపును గూర్చి పునరాలోచనకు ఎంతమాత్రపు అవకాశం లేదని విద్యాశాఖ డైరెక్టరుగారు నేడుచేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. సమ్మె చేస్తున్న విద్యార్థులు తమ చర్యను పునర్విమర్శించుకోకపోతే, ఆ యా కాలేజీల ప్రిన్సిపాళ్లు గత్యంతరం లేక, సమ్మెదార్ల పేర్లను జాబితాలలో నుంచి కొట్టివేయవలసి వస్తుందని హెచ్చరించారు.

పూరీ జగన్నాథుని రథోత్సవం

కటక్, జులై 14: పూరీలో జగన్నాథుని రథము, బలభద్రుడు, సుభద్రాదేవిగార్ల రథాలు వంటరాగా నేటి మధ్యాహ్నం గుండిబాచరినుంచి ఆలయాలవైపు పయనించింది. మైలున్నర పొడుగున్న యీ మార్గంలో రథాలు సాయంకాలం 5 గంటలకు కదిలాయి. చీకటిపడే సమయానికి బలభద్రుడు, సుభద్రాదేవిగార్ల రథాలు ఆలయాలకు చేరాయి. జగన్నాథుని రథం మాత్రం ఆలయానికి రెండు ఫర్లాంగుల దూరంలో నిలిచిపోయింది.

ఎన్నికల్లో పోటీకి చేనేతవారి సంకల్పం

నిడుబ్రోలు, జులై 14: చేనేత కాంగ్రెసు సభ్యులు, చేనేత పారిశ్రామిక సంస్థలు, సమకట్టిన జాతుల ప్రతినిధులను త్వరలో సమావేశపరిచే ప్రయత్నాలు జరుగుతున్నట్లు విశ్వసనీయంగా తెలియవస్తున్నది. రాబోయే ఎన్నికలలో పోటీచేసేందుకు తమ వర్గాలకు రెండవ అభ్యర్థులను నిలబెట్టే విషయమై యీ సమావేశంలో చర్చిస్తారట.

రైల్వేసమ్మెవిషయంలో రాజీకి ఇప్పటికీ సిద్ధమే

జయప్రకాశ్ ప్రసంగం

న్యూఢిల్లీ, జూలై 14: అఖిలభారత రైల్వే ఫెడరేషన్ అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ్ ఈ వేళ యిక్కడ అ. భా. తపాలా పనివారల యూనియన్ సమావేశంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ, రైల్వే కార్మికుల సమ్మెను ఏర్పాటు చేయటంలో రాజకీయమైన వుద్దేశ్యాలేమీ తమకు లేవనీ, సమ్మెను నిషేధిస్తూ అర్డినెన్సు జారీ చేసి ప్రభుత్వమే ఈ వివాదకు రాజకీయరూపం ఆపాదించిందనీ, ఆరోపించారు.

"ఇలాంటి ఆర్డినెన్సు జారీ చెయ్యటంవల్ల ప్రభుత్వం దేశంలోని శ్రామిక వర్గాన్ని యావత్తు అవమానపరంగా రెచ్చగొట్టి సవాలు చేసిందైంది.

రైల్వేసమ్మెవల్ల ఆహార ధాన్యాల రవాణాకు ఆటంకం కలుగుతుందనే అభ్యంతరం నిజానికి గణించతగింది కాదు; ఏమంటే, ప్రభుత్వం నోటీసు కాలంలోగా కరువుప్రాంతాలకు కావలసిన ధాన్యం అంతా చేరవేసుకోవచ్చు; అదీగాక సమ్మెకాలంలో అయినా ఆహార ధాన్యాలకు కొరతియేర్పడితే, ఆ కొరతిప్రాంతానికి ధాన్యపు రైళ్ళు నడుపుతామని మేము హామీ యిచ్చివున్నాము."

ఈ వివాదను సామరస్యంగా పరిష్కరించుకోటానికి ఇప్పటికీతాను సిద్ధమేనని వివాదాస్పదమైన అంశాలను మధ్యవర్తిపరిష్కారానికి నివేదించటం, ఇకముందు ఏవైనాతగవులు వస్తే అటువంటివాటిని పరిష్కరించటానికి శాశ్వతమైన వ్యవస్థను ఒకదానిని యేర్పాటు చేయటం, ఇవీ తాముకోరుతున్న కోరికలనీ ఆయన చెప్పారు. ప్రభుత్వం రాజకీయ దృక్పథాన్ని పరిహరించి నట్లయితే కరువుబత్తాలమీద వచ్చిన వివాదాలు కూడ తేలిగ్గాపరిష్కరించుకో వచ్చును అని ఆయనఅన్నారు.

"సరిహద్దులవద్ద పాకిస్థానీ సైన్యాలు కేంద్రీకరించ బడుతున్నాయనీ భారతదేశం, ప్రమాదావస్థలో వుందనీ ప్రభుత్వపక్షాన కొందరు ప్రకటనలు చేశారు. వాస్తవంగా ఇటువంటిప్రమాదంఏమైనాతటస్థిస్తే ప్రభుత్వానికి ఫెడరేషన్ యథాశక్తిగా మద్దతుచేయగలదని ఆయన హామీఇచ్చారు.

ఎలక్ట్రిక్ దీపాల హోల్డర్లు పరిశ్రమకు రక్షణ

న్యూఢిల్లీ, జులై 14: ఎలక్ట్రిక్ దీపముల హోల్డర్లు పరిశ్రమకు రక్షణ కల్పించాలంటూ పన్నులసంఘం చేసిన సూచనను భారత ప్రభుత్వం ఆమోదిం[illegible] పరిమళి మార్కెట్ ధరలు ప్రస్తుతం చాల ఎక్కువగా ఉన్నకారణంచేత, ప్రస్తుతం పన్ను రేటు పెంచవలసిన అవసరంలేదని ప్రభుత్వం తెలుస్తున్నట్లు వాణిజ్యశాఖ నేడు ప్రకటించినది.

ప్రస్తుతం ఉన్న రెవెన్యూ సుంకాలను రక్షణ సుంకంగా మార్చడం జరుగుతుందని కూడా ఆ ప్రకటనలో ఉన్నది.

ఆఫ్రికా ఖండ రక్షణ సమస్య

ఆహ్వానాన్ని ఈజిప్టు నిరాకరించే సూచన

కైరో, జులై 18: ఆఫ్రికా ఖండాన్ని దురాక్రమణనుంచి రక్షించే నిమిత్తం చర్చించటానికి ప్రిటోరియా (దక్షిణాఫ్రికా) లో జరిగే సంప్రదింపులకు రావలసినదని బ్రిటన్, దక్షిణాఫ్రికాలు ఈజిప్టును, ఆఫ్రికన్ వలస పాలక దేశాలను ఆహ్వానించినట్లు నిన్నరాత్రి అధికార రీత్యా తెలియ వచ్చినది. ఈ సమావేశానికి ఇంకా లేదీ నిర్ణయం కాలేదనీ, ఇది లండన్ రక్షణ సమావేశ ఫలితంగా ఏర్పాటవుతున్నదనీ తెలుస్తున్నది.

ఈజిప్టుతోపాటుగా ఫ్రాన్స్, బెల్జియం, స్పెయిన్, ఇతియోపియా, లైబీరియా, ఆంగ్లో ఈజిప్షన్ సుడాన్, పోర్చుగల్‌లు ఆహ్వానించబడినవి.

వ్యూహనిర్మాణం, రవాణా ఏర్పాట్లు మొదలైన అంశాలు ఈ సమావేశంలో చర్చించ బడతవని ప్రిటోరియాలో నేడు తెలియ వచ్చినది.

అయితే ఈ ఆహ్వానాన్ని ఈజిప్టు నిరాకరించ వచ్చునని ఈజిప్టు ప్రముఖ పత్రికలు నేడు సూచించినవి. సూయజ్ ప్రాంత సమష్టి రక్షణకు నిరాకరిస్తున్న తాను ఈ సమావేశంలో పాల్గొంటే సమష్టి రక్షణ సిద్ధాంతానికి అంగీకరించి నట్లవుతుందేమోనన్న సంశయం ఒకటి, తీరలో కలిసిపోవాలని కోరుతున్న సుడాన్‌ను బ్రిటన్, దక్షిణాఫ్రికాలు ప్రత్యేకించి ఆహ్వానించటం మరొకటి, ఈజిప్టు నిరాకరణకు కారణాలు కావచ్చునని తెలుస్తున్నది.

బొంబాయికి అంబేద్కర్ రాక

బొంబాయి, జులై 15: ఇండియా న్యాయశాఖమంత్రి డాక్టరు బి. ఆర్. అంబేద్కర్ గారు న్యూఢిల్లీ నుంచి యివాళ విమానంలో బొంబాయికి వచ్చారు. వారు సుమారు పారంగోజుల పాటు ఇక్కడ ఉంటారట.

ప్రస్తుతం ఇక్కడనే ఉంటున్న సంస్థానాలమంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగారిని మాడడానికై హైదరాబాదు ముఖ్యమంత్రి యం. కె. వెల్లోడీ గారు హైదరాబాదు నుంచి యివాళ విమానంలో యిక్కడికి వచ్చారు.

ఈజిప్టు - బ్రిటన్ సంధి సవరణ

ఈజిప్టు లేఖకు బ్రిటిష్ ప్రభుత్వ సమాధానము

అలగ్జాండ్రియా, జులై 14: బ్రిటిష్ రాయబారి సర్ రాల్ఫ్ స్టీవన్సన్ నేటి ఉదయము ఈజిప్టు వైదేశికశాఖ మంత్రితోను, హోంశాఖ మంత్రితోను నాల్గు గంటలసేపు సంభాషించెను. ఈ సమావేశము చాలా ముఖ్యమైనదని అభిజ్ఞ ఈజిప్షన్ వర్గాలవారు చెప్పుతున్నారు. బ్రిటన్ ఈజిప్టులు 1936 సం॥లో చేసికొన్న సంధిని సవరించు విషయమై ఈజిప్టు ప్రభుత్వం పంపిన లేఖకు బ్రిటిషు ప్రభుత్వమువారిచ్చిన సమాధానాన్ని సర్ రాల్ఫ్ స్టీవన్సను విదేశాంగశాఖ మంత్రికి అందజేసెనని తెలుస్తున్నది.

మూడు వారాలనుండి ఈజిప్టు బ్రిటన్ల మధ్య వైషమ్యభావము పెచ్చుపెరిగి యున్నది. సంధి సవరణ విషయమై బ్రిటన్ గావించిన సూచనను ఈజిప్టు తిరస్కరించడంవల్లను, సూయెజ్ కాలువ శీఘ్రంగా, పూర్తిగా ఖాళీ చేయాలని ఈజిప్టు పట్టుబట్టడంవల్లను, సూడాను పై ఉభయులకు ఆధిపత్యం వుండే యేర్పాటును మార్చాలని ఈజిప్టు కోరడంవల్లను రెండు దేశాల మధ్య వైషమ్యభావం పెచ్చుపెరిగి పోయింది.

ఇది యిట్లుండగా బ్రిటిషు వ్యాపారనౌక 'ఎంపైర్ రోషు'ను ఈజిప్టు నిర్బంధించిన విషయము ఇచ్చటి రాయబారవర్గాల చర్చలలో ముఖ్యస్థానమాక్రమిస్తున్నది.

నోటీసు యివ్వకుండా విదేశ నౌకలు ప్రవేశించ వీలులేదు

అలగ్జాండ్రియా, జులై 14: ఆచారము ననుసరించి 10 రోజులు ముందుగా తెలియజేసిన గాని బ్రిటిషు యుద్ధనౌకలుగాని, మరే యుద్ధనౌకలుగాని ఈజిప్టుప్రాంతీయ సముద్రములోనికి ప్రవేశించు హక్కు లేదని ఈజిప్టు నౌకాదళ ప్రతినిధి యొకడు నేడిక్కడ చెప్పాడు.

ఎట్టి సముద్రం లోనికి నాల్గు యుద్ధనౌకలను పంపినట్లు బ్రిటిషు నౌకాదళాధికారులు చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ అంతర్జాతీయ న్యాయశాస్త్రప్రకారం దిగ్బంధన కార్యకలాపాలు జరిపే హక్కు ఈ జిప్టు యుద్ధనౌకలకు కలదనీ, ఈ కార్యకలాపాలను సాగించకుండా వారు అడ్డజాలరని ఆతడు చెప్పాడు. అకాబా సింధుశాఖ అంతర్జాతీయ జలదారిగా గుర్తింపబడినప్పటికీ ఈజిప్టు ప్రాంతీయసముద్రంలో భాగమని యిచ్చట భావింప బడుచున్నది. అకాబా సింధుశాఖ ఒడ్డున వున్న ఎలావ్ రేవు పై దిగ్బంధనలు [illegible] ఈజిప్టు యుద్ధనౌకలు ఈసింధుశాఖలో టి[illegible] తిరుగుతున్నవి. నూర్యాస్తమయానంతరం నౌకలను కదలనివ్వడం లేదు.

బ్రిటిష్ పునరాయుధ ధారణ కార్యక్రమం

యుద్ధశాఖ ఉపకార్యదర్శి వ్యాట్ వ్యాఖ్య

బర్మింగ్ హామ్, జులై 15: "బ్రిటిష్ ప్రభుత్వం 470 కోట్ల పౌండ్లవ్యయంతో యుద్ధ పరికరాలు నిర్మించి, రక్షణలను సుదృఢం చేసుకొనడానికి ఒక కార్యక్రమం ప్రారంభించినది. ఇతరఉత్తర అట్లాంటిక సంధి రాజ్యాలు కూడా ఇట్టి కృషినే కొనసాగిస్తున్నవి. ఈ ప్రయత్నాల ఫలితంగా, రష్యా యుద్ధం ప్రారంభించకుండా నిరోధించడానికి తగినంతి బలం మనకు చేరుతుందని విశ్వసిస్తున్నాము." అని బ్రిటిష్ యుద్ధశాఖ ఉపకార్యదర్శి వుడ్రో వ్యాట్ నేటిరాత్రి ప్రకటించారు.

ఆయన ఇంకా ఇలా చెప్పారు:—

"రష్యా తగినన్ని ఆటంబాంబులు నిర్మించుకునే సమయానికి, రష్యాను ప్రతిఘటించడానికి తగినన్ని సాయుధ బలాలు ప్రజాస్వామ్యదేశాలకు ఏర్పడగలవు. పునరాయుధ ధారణ కార్యక్రమానికి బ్రిటన్ స్వస్తి చెప్పడం పశ్చిమ యూరపు అంతటికీ ద్రోహం తలపెట్టడమే అవుతుంది.

"రష్యాకు 215 డివిజన్ల సైన్యం ఉన్నది. రష్యా ఆక్రమణలో ఉన్న జర్మనీలో 22 రష్యన్ డ

జపాన్ శాంతి సంధి ము సాయిదా

ప్రపంచశాంతికి భంగకరమని 'ప్రావదా' విమర్శ

మాస్కో, జూలై 19: అంగ్ల-అమెరికనులు తయారుచేసిన జపాన్ శాంతి సంధి ముసాయిదా "ప్రపంచ శాంతి భంగపరచడానికి జరిగిన కుట్ర" అని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "ప్రావదా" ఈరోజున వ్యాఖ్యానించినది. అంతేకాక ఆ ముసాయిదా దూరప్రాచ్య సమస్యలు శాంతియుతంగా పరిష్కారం కావడానికి ప్రతిబంధకమని కూడా ఆ పత్రిక విమర్శించినది.

"ప్రావదా" ఇంకా ఇలా వ్రాసినది: "కొరియా యుద్ధ విరమణకు సంభాషణలు ప్రారంభమైన సమయంలో ఈ ముసాయిదా ప్రచురింపబడడం పరిగణించదగిన విషయం. ఈ ముసాయిదా అంతర్జాతీయ తీవ్రతను అధికంచేయడానికి ఉద్దేశింపబడినది."

బర్మా ఆయిల్ కంపెనీ వాటాల అమ్మకం

బర్మా ప్రభుత్వానికి బ్రిటిష్ ఋణ సహాయం

రంగూను, జులై, 15; బర్మా ఆయిల్ కంపెనీ తాలూకు వాటాలలో మూడోవంతును బర్మా ప్రభుత్వము కొనుక్కొనే నిమిత్తమై బర్మా ప్రభుత్వానికి బ్రిటిష్ ప్రభుత్వము 50 లక్షల పౌనల ద్రవ్యమును ఋణముగా యిచ్చుటకు అంగీకరించినదని నమ్మకమైన వర్గాలద్వారా ఇచట తెలియుచున్నది. బర్మా ఆయిలు కంపెనీయు న్నూ బర్మా ప్రభుత్వమున్నూ యీ కిరసనాయిలు కంపెనీలో జాయింటు భాగస్వాములుగా ఉండి వ్యాపారము సాగించుటకు ఒడంబడిక చేసుకున్నారు. ఈమధ్య బర్మాలోని పరిస్థితులు అస్థిమితముగా నుండుటవల్ల కిరసనాయిలు ఉత్పత్తి సరిగాలేదు. బర్మా ఆయిలు కంపెనియొక్క మేనేజింగ డైరెక్టరగు డబ్లియు. ఐ. అబ్రహాంగారు లండనునుండి యిటీవల రంగూనుకు వచ్చి బర్మా ప్రధానియైన తాకిన్ నూగారితో మాట్లాడిరి. కిరసనాయిలు ఉత్పత్తిని వృద్ధి చేయుటకై ప్లానులు పూర్తి చేశారు. మధ్య బర్మాలోని నూనెగనుల వద్ద చాక్ వద్ద నూనె శుద్ధిచేసే పెద్ద యంత్రాలయమును యీ కంపెనీవారు స్థాపించిరి. ఈ యంత్రాలయములో బర్మాకు కావలసిన పెట్రోలియంలో నూటికి 42 వంతు ఇక్కడ ఉత్పత్తి అయి శుద్ధిచేయ బడుతోంది.

చైనాతో జపాన్ వాణిజ్యం

టోకియో, జూలై 15: కొరియా యుద్ధవిరమణ సంభాషణలు సంతృప్తికరంగా కొనసాగినట్లయితే, కమ్యూనిస్టు చైనాతో తిరిగి వాణిజ్య సంబంధాలు నెలకొల్పుకొనడానికి అనుమతించమని జపాన్ ప్రభుత్వం జనరల్ రిజ్జివేను అభ్యర్థించ గలదని ఇక్కడి అభిజ్ఞ వర్గాలవారు చెబుతున్నారు. ఈ ప్రతిపాదనపట్ల అక్రమణాధికారుల అభిప్రాయాలు తెలుసు కొనడానికి జపాన్ ప్రభుత్వం ఇదివరకే ప్రయత్నాలు చేసినదట.

ఫిలిప్పీన్సుకు నష్టపరిహారం

మణిలా, జూలై 15: జపాన్ ఆర్థిక వ్యవస్థకు భంగంకలుగని విధంగా 20, 25 సంవత్సరాలలో జపాన్ నుండి "వందలకొలది కోట్ల డాలర్ల" నష్టపరిహారం రాబట్టుకొనడానికి ఫిలిప్పీన్సు ఒక పథకం తయారు చేసినది. జపాన్ శాంతి సంధి ముసాయిదా పరిశీలిస్తున్న ప్రభుత్వ సంఘాధ్యక్షుడు విదేశాంగ మంత్రి అయిన జనరల్ కార్లాస్ పి. రోములో సైనికయం వెల్లడిచేశారు.

నష్ట పరిహారాల ఉపసంఘం ఆ సంఘానికి సమర్పించిన నివేదికలో పై పథకాన్ని పొందు పరచడమైనది. నష్టపరిహారాలు చెల్లించే సమస్యను పరిష్కరించడానికి ఎట్టి ప్రతిపాదనలు జరుగని కారణంచేత ప్రభుత్వ సంఘం జపాన్ శాంతిసంధి ముసాయిదాను నిరాకరించినది.

'పాక్ అధికారులతో గ్రాహం సంప్రతింపులు

లాహోర్, జూలై 16: కాశ్మీరులో ఐక్యరాజ్యసమితి ప్రతినిధి డా॥ ఫ్రాంక్ గ్రాహం మొన్న రావల్పిండి వచ్చెను. ఆనాడే ఆయన కాశ్మీరు వ్యవహారాల పాకిస్థాన్ మంత్రి సర్ జఫ్రుల్లా ఖాన్, ఆతని శిబ్బందులతో ముఖ్యులను కలిసికొని చర్చలుజరిపెను. నిన్న ఆయన కాశ్మీరువ్యవహారముల శాఖ కార్యదర్శితోను, ఉప కార్యదర్శితోను విడివిడిగా స్వల్ప కాలము ఇష్టాగోష్ఠిగా సంభాషణలు జరిపెను. ముఖ్యాన్న సమయమున డా॥ గ్రాహం జాతీయ చిత్రపటశాల ప్రదర్శన శాలను చూచుటకు లక్నోకు వెళ్లెను. ప్రస్తుత కార్యక్రమము ననుసరించి నేడు ఆయన 'ఆజాద్ కాశ్మీరు' రాజధానియగు ముజఫరాబాదుకు బయ్యెళ్ళి, ఆ ప్రభుత్వ అధ్యక్షునితోను, మంత్రులతోను ఆజాద్ కాశ్మీరు ఉద్యమనాయకుడగు చౌదరీ గులామ్ అబ్బాస్‌తోను మాట్లాడును. జూలై 17 తేదీన ఆయన కరాచీవెళ్ళి, పాకిస్థాన్ ప్రభుత్వంతో కాశ్మీరువ్యవహారాన్ని గూర్చి చర్చలు సాగించును.

'కాశ్మీర్‌లో పాకిస్థాన్ సేనకు స్థానం లేదు'

షేక్ అబ్దుల్లా ఉద్ఘాటన

శ్రీనగరు, జూలై 15: "జమ్మూకాశ్మీరు జరగవలసిన పూర్వకార్యక్రమాన్ని పక్షములను ఘనస్థానంలోనే. కాశ్మీరులో ఉండడానికి, పాకిస్థానుకు సైనిక సహాయం లేదు, న్యాయబద్ధమైన సమ్మతిమైన హిందూ గానీ, ముస్లిం గానీ, ఆ రాజు కాశ్మీరుప్రభుత్వాన్ని రద్దుచేయాలి. పాకిస్థాను తన సైన్యాలను కాశ్మీరు నుండి ఉపసంహరించుకోవాలి. శరణార్థులను పునరుద్ధరించే బాధ్యత న్యాయసమ్మతముగా నొప్పుడైన కాశ్మీరు ప్రభుత్వానికి లోబడి యుండాలి. ఎందువల్ల నగా ఉత్తరోత్తరా ఈ శరణార్థులు జమ్మూకాశ్మీరు నిర్ధారణలో పాల్గొనవలసియున్నారు" అని కాశ్మీరుప్రధాని షేక్ మహమ్మద్ అబ్దుల్లాగారు 50 వేలమంది సమావేశమైయున్న మహాసభలో ఉపన్యాసిస్తూ చెప్పారు.

కాశ్మీరు దండయాత్రలో పరిత్రి సంకరు షేక్ అబ్దుల్లాగారు పాకిస్థాన్ ను తీవ్రంగా ఖండిస్తూ ఇలాఅన్నారు: "కాశ్మీరును పాకిస్థానులో కలుపుకోవాలని పాకిస్థాను బ్రహ్మాండమైన ప్రయత్నంచేసింది. కాని ఆ ప్రయత్నం విఫలమైంది. కష్టకాలంలో కాశ్మీరుకు తోడ్పడినందుకు కాశ్మీరు ప్రజలు పండిత నెహ్రూగారు, భారత మహాజనులకు కృతజ్ఞతాబద్ధులై వున్నారు. కాశ్మీరీలు భారతదేశాన్ని విడనాడరు. కాశ్మీరుసమస్య కేవలము భూభాగానికి సంబంధించిన సమస్య కాదు. దానిలో గొప్పసిద్ధాంతాలు యిమిడివున్నవి. జిన్నా ద్విజాతి సిద్ధాంతము కేవలము మ్యాయని కాశ్మీరీ ముస్లిములు నిరూపించారు. ఇంతేగాక వారు మతితత్వాన్ని జయప్రదంగా ప్రతిఘటించారు. విభజనానంతరం భారతదేశంలో మతావేశం పెచ్చుపెరిగినప్పుడు కూడా కాశ్మీరీలు మతితత్వానికి లోనుకానప్పుడు యిప్పుడు కాశ్మీరీల వైఖరిపిమయమై ఎవ్వరైనను సంశయించి వీలగునా? కష్టకాలంలో కాశ్మీరీలకు భారతదేశం సహాయం చేసిన మీదట కాశ్మీరీలు భారతదేశంలో గాని పాకిస్థాన్‌లో గాని, భారతదేశంలో గాని పనేమీ లేదు. మీ పనంతా పాకిస్థాన్‌లోనే' అని నేను ఆయనకు స్పష్టపరిచాను. 'ఘోరమైన దురాక్రమణకు గురియైన మా వద్దకు వచ్చిన దేమి ప్రయోజనము? దురాక్రమణ చేసిన వాడివద్దకు వెళ్లి అతని సంజాయిషీ పుచ్చుకొనండి' అని నేను డా॥ గ్రాహంతో చెప్పాను."

తపాలా పనివాండ్ల సమ్మె ప్రయత్నం

ఢిల్లీ, జులై 15: అఖిలభారత తపాలా జవానుల క్రింది తరగతి పనివాండ్ల సంఘము 2 దినములు సభచేసి నేటితో సభ ముగించెను. తపాలా పనివాండ్ల కోరికలను ప్రభుత్వము యీజేర్చునట్లుగా నిర్బంధించదనిమిత్తమై సమ్మెచేయు విషయములో ఒక అంత్యనిర్ణయమును నెలాయించుటకై కార్యవర్గమండలికి అధికారము సంగబడినది. ఈతపాలా పని వాండ్ల సంఘముయొక్క కార్యవర్గము ఆగస్టు 7 తేదీ నాగపూరులో అందుకొరకై సమావేశమగును. సమ్మె చేయవలెనని కార్యవర్గము నిర్ణయించే యెడల ఆ విషయమును భారతప్రభుత్వమునకు సమ్మెజరుగనున్న సంగతి ముందుగా తెలియజేయవలెనని అధికార మివ్వబడినది. ఆగస్టు 27 తేదిని రైల్వే సమ్మె జరుగునప్పుడే యీ తపాలా సమ్మె కూడా జరుగవచ్చును. అఖిల భారత తపాలాపనివాండ్ల సంఘమునకు అనుబంధింపబడిన శాఖాసంఘములు సమ్మెనిమిత్తమై తీర్మానములు చేయవలెననియు ఆట్టి తీర్మానములను అఖిలభారత యూనియన్ కార్యదర్శికి ఆగస్టు 5 తేదినాటికి అందజేయవలెననియు ఈ స్థానికులకు ఆగూ శాఖాసంఘములకు యివ్వబడెను.

సమ్మె చేయుటకై పనివాండ్లపై న్యాయమైన జీతాలు గలదనియు, భారతప్రభుత్వ న్యాయాధికారి జారీచేసిన ఆర్డినెన్సు అట్టిజీతాలను ఎదిరిస్తూన్నదనియు ఆర్డినెన్సును ఖండిస్తూన్న ఒక తీర్మానము చేయబడెను. ఈ సభలో జయప్రకాశ్ నారాయణ గారు యిలాఅన్నారు:

క్రొత్తగా జారీచేయబడిన ఆర్డినెన్సుయొక్క ఫలితప్రభావము గవర్నమెంటు ఉద్యోగుల సంఘమునకు ఏ విధంగా వర్తించునో చర్చించుటకై ప్రభుత్వోద్యోగుల సంఘ ప్రతినిధుల సమావేశమొకటి ఆగస్టు 6 తేదిన జబల్పూరులో జరుపదలచియున్నాను.

కృష్ణానది నీటి సుంకం

విజయవాడ, జూలై 14: కృష్ణానది నీటిసుంకం ఆనకట్టలలో 7 పెట్టెలు, 6 తలుపులు మూసివుండగా ఆనకట్టపైన 7.4 అడుగులు వున్నది.

ఎన్నికల ప్రణాళికలో భాషారాష్ట్ర ప్రస్తక్తి

భాషారాష్ట్రవాదుల సంతోషము

బెంగుళూరు, జూలై 15: దక్షిణభారతంలోను, పశ్చిమ భారతంలోను భాషా రాష్ట్రాలను నిర్మించుటకు దర్శకులు పైకోసు ప్రస్తావన కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో నున్నందుకు సంతోషము ఎలియచ్చు తీర్మానమును నేడు సాయంకాలము యిచ్చట సమావేశమైన భాషారాష్ట్ర వాదులు ఆమోదించారు. ఈ సభలో ఆంధ్ర, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, విదర్భ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రభుత్వంవారు తమ చిత్తశుద్ధికి తీర్మానంగా ఎన్నికల ప్రణాళిక సంకల్పాన్ని సాధ్యం త్వరలో జాంసిరీ కమిషనును యేర్పరచాలని తీర్మానం కోరుతున్నది. సరిహద్దులు మున్నగు ముఖ్య విషయాల సందర్భమున ప్రజలు ఒకేమాట నిర్ణయించాలని, వివాదగ్రస్తములైన విషయాల పరిష్కారానికై నియమించబడు యే సంస్థ నిర్ణయమైనా పరిశీలించి గౌరవించాలని తీర్మానము ప్రజలను కోరుతున్నది. వివిధ రాష్ట్రముల ప్రతినిధులపక్షాన నొకదానిని సమావేశపరచడానికి ఈ సందర్భమున యితర చర్యలు గైకొనడానికి సభవారు ఆగస్టులో కూడిన ఒక సంఘమును యేర్పరిచారు. శ్రీ నిజలింగప్పగారు ఈ కమిటీ సమావేశకర్త. ఈ సభకు శ్రీ శంకరరావు దేవ్ గారు అధ్యక్షత వహించారు. 19 మంది ప్రతినిధులు హాజరైనారు.

ఈ ఉపసంఘంలో శ్రీ శంకరరావు దేవ్, శ్రీ వ్రజలాల్ బియానీ గారుగూడ వున్నారు.

హైదరాబాదు బాలభటోద్యమం

అఖిలభారత సంస్థతో విలీనం చేయుటకు ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, జులై 15: హైదరాబాదు బాలభటోద్యమాన్నీ, గరల్ గైడ్సు ఉద్యమాన్నీ కూడా అఖిలభారత సంస్థలతో కలిపివేయడానికి హైదరాబాదు ప్రభుత్వంవారు నిశ్చయించారు. ఇదే ఉద్దేశ్యంతో హైదరాబాదు సికిందరాబాదుల్లోని బాలభట సంఘాలు, హైదరాబాదు గరల్ గైడ్సు సంస్థా ఈ మూడుకలిసి ఒకేఒక సంఘంగా ఏర్పాటు చేయబోతున్నారు. యీ రెండు పనులూ సెర్వేర్డానికిగాను హైదరాబాదుప్రభుత్వంవారు ముఖ్యమంత్రి పోషకుడు గానూ, విద్యామంత్రి అధ్యక్షుడుగానూ ఒక తాత్కాలిక సంఘాన్ని ఏర్పాటు చేశారు. సంస్థానంలో బాలభటోద్యమానికి జవమూ, జీవమూ చేకూర్చడమే యీ సంఘంయొక్క ముఖ్య లక్ష్యం.

హైదరాబాదుకు మద్రాసు మంత్రులరాక

సికిందరాబాదు, జులై 16: మద్రాసు ముఖ్యమంత్రి పి. యస్. కుమారస్వామి రాజాగారూ, ఆర్థిక మంత్రి బి. గోపాల రెడ్డిగారూ, బెంగుళూరునుంచి యివాళ యిక్కడికి వచ్చారు. రేపిక్కడ జరుగనున్న కర్ణాటక సంగీతపరిషత్తు సభలో వారు పాల్గొంటున్నారు. ఈ మహాసభలో ఇండియా, మైసూరు, హైదరాబాదు ప్రభుత్వాల ప్రతినిధులు కూడా పాల్గొంటారు.

సమ్మె తీర్మానానికి యన్.యస్. రైల్వే యూనియన్ ఆమోదం

సికింద్రాబాదు, జులై 16: యన్. యస్. రైల్వే ఉద్యోగుల యూనియన్ తాలూకు కేంద్రసంఘం వారు డా॥ యన్. యం. జయసూర్యగారి అధ్యక్షతను నిన్న రాత్రి ఇక్కడ అ. భా. రైల్వేపనివారి ఫెడరేషనువారు గావించిన సమ్మె తీర్మానాన్ని ఏకగ్రీవంగా గ్రహించారు. సర్వాధికారాలలోనూ ఒక సమ్మె సంఘాన్నికూడా ఎర్పాటు చేశారు. ప్రభుత్వంతో మరి రాజీప్రసీయం పుట్టుకోవద్దని ఫెడరేషన్ వారికి సలహా కూడా యిచ్చారు.

మహాలంకర్ గారికి రాజమండ్రిలో పౌరసన్మానం

రాజమండ్రి, జూలై 12: భారత పార్లమెంటు స్పీకరు జి. వి. మావలంకర్ గారు యీ 25 న ఇక్కడకు రానున్నారు. వారి పౌరసన్మానం ఏర్పాటుచేయ పురపాలక సంఘం వారు తీర్మానించుమని కొన్ని మిత్రులు 500/-ల కేటాయించారు.

అనంతపురం ఆర్ట్సుకాలేజీ ప్రిన్సిపాల్

మదరాసు, జులై 16: శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు, బి. యల్. మనను అనంతపురం ఆర్ట్సు కళాశాల ప్రిన్సిపాలుగా నియమించారు.

హైదరాబాదు (ఉస్మాన్‌గంజ్) మార్కెటు ధరలు

(సమ్మయివారు గుంట్రు మచ్చయ్యగారి చెంకడేశం)

హైదరాబాదు, జూలై 16: బంగారం తులం 131 132-0-0 : వెండి 100 తు 226-0-0.

పల్లా ఒకటికి పసుపు 80-100 పెసలు 65, 66. కందులు 50-52: మినుములు 80-0-0 లంకలు 60-61 తులపలు 48-49 కందిపప్పు 70- 72-0-0 కందిపప్పు చిన్నది 66 - 67 పెసరపప్పు 84-0-0 మినపపప్పు 120-0-0 పేదుశెనగపప్పు 112-113 ఆముదాలు 103 నిండువందు 35-50-0-0: మిర్చి 150-190 కుమలు 67 68 పసుపులు 16 శేర్లమణుగు 35-8 0ఆవాలు: 14-4-0-16-0-0 ఉల్లిగడ్డలు 1 కి 28-36

క్రీడారంగం

మద్రాసు టెన్నిస్ టోర్నమెంటు

మద్రాసు, జూలై 14: 1950-51 మద్రాసురాష్ట్రంలో అత్యుత్కృష్టమైన టెన్నిస్ ఆటగాండ్రపట్టిక ప్రచురింపబడినది. మొదటిస్థానం యస్. విశ్వనాథాన్‌కు లభించినది. పొరుగు రాష్ట్రంలో అగ్రగణ్యుడైన టెన్నిస్ ఆటగాండ్రు: (1) యస్. విశ్వనాథాన్. (2) సి. యస్. శేషాద్రి. (3) ఆర్. కృష్ణన్, (4) టి. కె. రామనాథన్. (5) యస్. వి. జి. అప్పారావు.

ప్రెసిడెన్సీ ఫుట్‌బాల్ టూర్నమెంటు

మద్రాసు, జులై 16: ప్రెసిడెన్సీ ఫుట్‌బాల్ టూర్నమెంటునందు నిన్న సాయంత్రం రెండు ఆటలు జరిగినవి. ఒక ఆట యందు మూన్‌లైట్ ఫుట్‌బాల్ క్లబ్బు జట్టు, సన్నయప్ప జట్టును 3-1 గోలులతో ఓడించింది. రెండవ ఆట యందు తిరుచిజిల్లా ఫుట్‌బాల్ సంఘం జట్టు, వింకో స్పోర్ట్సు జట్టును 2-1 గోలులతో ఓడించింది. రెండవ ఆట ప్రేక్షకులకు మంచి ఉత్సాహకరమైన రేకులు కలిగించినవి.

మద్రాస్ టేబుల్ టెన్నిస్

మద్రాసు కమర్షియల్ అఫీషియల్స్ పార్టీ టేబుల్ టెన్నిసు టూర్నమెంటునందు ఆదివారం జరిగిన ఆటల ఫలితము లిల్లున్నవి. పురుషులు సింగిల్సు ఫైనలునందు వి. శివరామన్ ఎం. ఎస్. రామన్‌ను ఓడించెను. పురుషులు డబుల్సు ఫైనలు నందు వి. శివరామన్ ఎం. ఎస్. రామన్‌లు పి. కె. పార్థసారథి జి. టి. తిరుమల స్వాములను ఓడించారు. స్త్రీలు సింగిల్సు ఫైనలు నందు మిసెస్ సి. కె. కె. పిళ్ళై, మిస్, టి. ఎస్. లక్ష్మిని ఓడించెను. నాన్ మెడలిస్టు సింగిల్సు ఫైనలునందు రెక్సు అల్బుకర్క్, ప్రకాశరావును ఓడించాడు.

ఆటల అనంతరం ఫేఫ్ ప్రెసిడెన్సీ మాజిస్ట్రేటు ఎం. ఎ. పంకట్రమణ నాయుడుగారు పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు.

బొంబాయి బాడ్మింటన్ ఫైనల్

బొంబాయి, జులై 15: ఇండియా క్రికెటు క్లబ్బు బాడ్మింటన్ టూర్నమెంటు ఫైనల్సునందు నేడుపుగుపులు సింగిల్సులో బాంగ్ పెంగ్‌నూన్ (మలయా), దేవేందర్ మోహన్‌ను ఓడించాడు. స్కోరు 15-11, 15-4 స్త్రీలు డబుల్సు ఫైనలునందు మిసెస్ ముంతాజ్ లాత్వేలా, మిసెస్ లేవీ గులు మిసెస్ సుందర్ జి. పట్వర్ధన్, మిస్ సుమన్ దేవ్ ధార్‌లను ఓడించారు. మిక్స్‌డ్ డబుల్సు ఫైనలునందు హెన్రీ ఫెరీరా, మిస్ సుమన్ దేవ్ ధార్‌లు దేవేందర్ మోహన్, మిస్ లక్ష్మి నాథ్‌లను ఓడించారు. ఆటల అనంతరం గెలుపొందిన వారికి బహుమతు లూసంగబడినవి.

చిత్రాల్ సంస్థానంలో విమానాశ్రయ నిర్మాణం

కరాచి, జులై 14: చిత్రాల్ సంస్థానంలో ప్రయాణీకుల విమానాలు, రవాణా విమానాల రాక పోకలకు అనుజ్ఞన ఒక పెద్ద విమానాశ్రయం నిర్మించినట్లు పాకిస్థాన్ రేడియో నేటి అపరాహ్ణం ప్రకటించినది.

పాకిస్థాన్‌లో చేరడానికి నిర్ణయించిన చిత్రాల్ సంస్థానం వాయవ్య పాకిస్థాన్‌లో ఉన్నది. ఈ సంస్థానం చేరుకొనడానికి 11,000 అడుగులఎత్తున ఉన్న లోవారీకనుమఒక్క మేమార్గం. ఆ కనుమగుండా మోటార్ కార్లు ప్రయాణం చేయడం కూడా కష్టం. సంస్థానంలోని ఖనిజ సంపదను అభివృద్ధి పరచడానికి విమానాశ్రయం నిర్మించినట్లు పాకిస్థాన్ రేడియో ప్రకటించినది.

కమ్యూనిస్టుదాడులతో సంబంధమున్న 49 మంది అరెస్టు

నంద్యాల, జూలై 14: గతనెల 16 రాత్రి యీ తాలూకాలోని కనుముల కొల్వ, బియ్యపు కోదూరు గ్రామాలపై జరిగిన కమ్యూనిస్టు దాడులతో సంబంధం వున్నదనే అనుమానంపై ఆ రెండు గ్రామాలలో మొత్తం 49 మందిని పోలీసులు అరెస్టుచేశారు. ఆయుధాలు ధరించి, అక్రమ సమావేశంలో పాల్గొని, యింట్లపైబడి, దొంగలతనాలు చేసినందుకుగాను పీనల్ కోడ్ 147, 148, 395, 457, 380 సెక్షన్ల క్రింద నేరాలుమోపి, అరెస్టుచేశారు. వీరందరినీ జామీనుపై విడుదల చేశారు. (స్వ. వి.)

హోసపేటలో కలరా

హోసపేట, జూలై 14: గత 10 రోజులుగా యిక్కడ కలరావ్యాధి వ్యాపించింది. రోజుకు రెండు మూడు చొప్పున వ్యాధి సోకినట్లు వార్తలు వస్తున్నాయి. పురపాలక సంఘ ఆరోగ్యశాఖవారు వ్యాధి నిరోధానికి కృషి చేస్తున్నారు. (స్వ. వి.)

శ్రీకాకుళం కాలేజీకి ప్రిన్సిపాల్ నియామకం

శ్రీకాకుళం, జూలై 14: స్థానిక ప్రభుత్వ ఆర్టుకాలేజికి ప్రిన్సిపాల్‌గా రాజమండ్రి ఆర్టుకాలేజీలో రసాయనికశాఖ అధ్యాపకుడుగా పనిచేస్తున్న ఎన్. ఎల్. నరసింహంగారిని నియమించారు. (స్వ. వి.)

ఈ 17 న విజయవాడలో జరుగవలసిన కృష్ణా జిల్లా సోషలిస్టుపార్టీ సమావేశం ఈ 19 కి వాయిదాపడింది.

రేడియో

జూలై 18 బుధవారం

మ్రాస్ ఎ

ఉ॥ 7 తెలుగున వా॥ 7.15 మద్రాసు (వి) వరె 7.30 మద్రాసు వరె 8 అంగ్లమున వా॥.

మ॥ 12-30 మధ్యాహ్న పాఠశాలా విద్యార్థులకు సులభగణితము నాలుగు ప్రాథమిక సూత్రములు ప్రసంగం మహిళా ప్రపంచం పాఠశాల విద్యార్థుల 1 మద్రాసు (వి) వరె 1.30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1.50 తెలుగున వా॥ 2 మద్రాసు (వి) వరె 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు నేటి చిత్రపటము మిశ్రలోహములు ప్రసంగం హిందీపాఠము 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు నిర్మాణ చిత్రములు సింప్లాస్టిక్ ప్రసంగం బడిలో నాటకాలు మూగ వెళ్ళిరావుడు నాటిక సంగీత పాఠము.

సా॥ 5-30 అల్లం కోటీశ్వరరావు గోటు వాద్యం 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు బాలవరణము 6-20 విజయవాడ నేటిదూరదర్శన్ 6-30 గ్రామముల కార్యక్రమం ఎరువులు పంటల అభివృద్ధి వ్యవసాయశాఖవారి ప్రసంగం జానపదగేయము విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామముల కార్యక్రమం పరిణమించుచున్న రాష్ట్ర పరిణామము 7-30 సంగీతరీతి 7-45 భరత నాట్యము అభినయము ప్రసంగం పి తాండవ కృష్ణ 8 వి. శ్రీనివాసన్ 8-20 అల్లం కోటీశ్వరరావు గోటువాద్యం 8-40 వి. శ్రీనివాసన్ 9 ఆంగ్లమున వా॥ 9-15 శ్రోతలు కోరిన పాటలు (వి) 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7.30 దుర్కిణీ యజ్ఞరామశాస్త్రి 8 అంగ్లమున వా॥.

మ॥ 1 మహిళామండలి తమిళమున 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1.50 ఫిలిం సంగీతం (వి) రామరాజ్యం మహాలక్ష్మి 2-10 (వి) వరె 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4-30 పాశ్చాత్య సంగీతం (వి).

సా॥ 5-30 జి. జె గ్రేయిల్ సితార్ 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 ఎ. లక్ష్మి 7 సినిమా సంగీతం (వి) ప్రసన్న. మంత్రకుమారి. కాలేజాదర్. హనుమేహంబూ. 7-30 జంత్రసమ్మేళనము 7-45 తమిళమున ప్రసంగం 8 వైదిలీ నాగేశ్వరరావు 8-30 కొత్తమంగళం వి. యస్. శ్రీనివాసన్ 9 ఆంగ్లమున వా॥ 9-15 ఆంగ్లమున ప్రసంగం 9-30 (వి) వరె 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 అరియకుడి రామానుజయ్యంగార్ (వి) 7-30 (ఎ) వరె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12 30 మధ్యమిక పాఠశాలా విద్యార్థులకు సులభగణితము నాలుగు ప్రాథమిక సూత్రములు ప్రసంగం వి. సుబ్రహ్మణ్యశాస్త్రి ఆహారపు విలువ క్రొవ్వు పదార్థములు వైద్యుని ప్రసంగం పాఠశాల దిన చర్య 1 గీతమాలిక (వి) 1.30 (ఎ) వరె 1-40 సినిమా పాటలు (వి) 1-50 తెలుగున వా॥ 2 గోటువాద్యము నిలయ విద్యార్థులకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు నేటి చిత్రపటము మిశ్రలోహములు ప్రసంగం హిందీ పాఠము 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు నిర్మాణ చిత్రములు సింప్లాస్టనెల్ ప్రసంగం బడిలో నాటకాలు మూగ వెళ్ళిరావుడు నాటిక సంగీత పాఠము.

సా॥ 5.30 (ఎ) వరె 6-20 సాయంకాలసంగీతం (వి) 6.30 గ్రామముల కార్యక్రమం పశువులు పంటల అభివృద్ధి వ్యవసాయశాఖవారి ప్రసంగం జానపదగేయము విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7 15 గ్రామముల కార్యక్రమం పరిణమించుచున్న రాష్ట్ర పరిణామము 7.30 (వి) వరె 7.45 భారత నట్యము అభినయము ప్రసంగం పి తాండవ కృష్ణ 8 వి. శ్రీనివాసన్ 8.20 అల్లం కోటీశ్వరరావు గోటువాద్యం 8-40 వి. శ్రీనివాసన్ 9 ఆంగ్లమున వా॥ 9.15 శ్రోతలు కోరిన పాటలు (వి) 9.30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 హిందీలో నేటి కార్యక్రమం నేటిదే 7.20 వి. తెల్లప్ప 7.50 పాడగ కలంటలా సులపరి 8 ఆంగ్లమున వా॥ 8.15 గీరిబుంబాబ్‌పట్టేల్ 8.25 కలంటలా సులపరి శాస్త్రి సంగీతం 8-30 ఎ. బి. ఆర్. ఆర్కెస్ట్రా సర్వేశాలు గొయ్యిలో 8-40 పాడగ కె. నారాయణరావు.

మ॥ 12 30 కార్మిక సంగీత్ (వి) 1 గీత్ (వి) 1.10 గేయపాట (వి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 మధురపుబిలియర్డ్ (వి) 1.50 తెలుగున వా॥.

సా॥ 5.30 హిందీలో పిల్లల కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6.10 స్థానిక ప్రకటనలు 6-20 శాస్త్రీయసంగీతం కలంటలా సులపరి 6-35 మజరగీత్ హుమాయిదేగ్ 6.45 గ్రామసీమల లాలగృహపాటమనము పురాణము వి. సాంబశివరావు నృత్యవాద్యము (వి) 7 తెలుగున వా॥ 7.15 గ్రామసీమ సంయుక్తరాజ్యసంస్థ ప్రసంగం వి వెంకటేశ్వరరావు వరాలతొట్ల కథానిక వి. జయరామారావు విశేషాలు మార్కెట్ ధరలు వాతావరణము 8 15 నేటి హైదరాబాద్ ఆంగ్లమున ప్రసంగం 8-30 ఆంగ్లమున కార్యక్రమం 8-40 వి. రాఘవగీతం (వి) 8-50 వి ఉత్తమ కథానిక కెలుగాలి రజని దంపతులు 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 ఉర్దూలో నాటిక 10 భక్తిమయ సంగీతం కులకర్ణి 10.15 ముగింపు.

మదరాసు ధరలు

మదరాసు, జూలై 16.

బంగారం-వెండి నేటి విద్యాన్నం 1 గంటలకు నవరసు 1-8 ఎర్రధరుకొమ్ము నేల్బుటూర్పురోసహా రు. 77-12-0 పెట్టాలంగారు తులం 114.0.0 మూసు బంగారు 111.0-0 పీచువెండి తులం 100-8 (రెడి) 201-0-0 వెండి తులం 1-8 2-1-0.

పేరుసేనగ : (531 పౌ 1-8 ఎర్రుకోస్తా గిర్దంగులు మెషీన్ -నేల్బుటూర్పురోసహా) కొత్తది.

కొరమాండల్	210-0-0
పేరుశనగమూడి ఎర్రుపెల్లర్ బిలో 3%	
నామినల్ (500 పౌ)	రు. 423, 424
పెంకాయ మూడి (37½ పౌనులు గల దబ్బా)	
ఒకటి-	
క్వినాడా (ఎమ్. ఎస్. బ్రాండ్)	రు. 40.0.9
కాలికట్	రు. 40-0-9.

అముదం

500 పౌనులు గల బాదువ ఒకటికి	
"తిరుపత్తూర్"	రు. 530-0-0
తిరనల్వేలిపేట"	రు. 550-0-0

పంచదార

"మోతిహరి	రు 103-12-1
ప్యారీ	102-0-2

గాంధీజీ జీవిత చిత్రం

లండన్, జులై 15: బ్రిటిష్ ఎల్ పాస్కల్ ప్రసిద్ధ నలనచిత్ర నిర్మాత మహాత్మాగాంధి జీవిత చరిత్రను చలనచిత్రంగా నిర్మించ సంకల్పించుకొన్నాడు. ఈ చిత్రంలో ప్రసిద్ధ సినీనటుడైన బెన్ కింగ్స్ లీ, పండిత జవహర్‌లాల్ నెహ్రూ పాత్ర నిర్వహించ నున్నాడని తెలియవచ్చింది. అయితే గాంధీజీ పాత్రను నిర్వహించడానికి తగిన వ్యక్తి ఇంకా దొరకలేదని తెలుస్తున్నది. రెక్స్ హారిస్ అనువరేకు నువుంట్ బాటెన్ పాత్రధారిగా నటించునని కూడ తెలుస్తున్నది. మహాత్మాజీ చరిత్రను చలనచిత్రం నిర్మించవలసిందని జాతి బెర్నార్డ్ షా, పాస్కల్‌ను కోరినట్లు తెలుస్తున్నది. అంతేగాక ఆ చిత్రమును ఏవిధంగా నిర్మించవలసినదీ సూచిస్తూ ఆ నూతను అతనికందించిన పండిత నెహ్రూ పాస్కల్ కలుసుకోవలెనని కూడ కో